సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 24 అక్టోబర్ 2024 : పేజీలు 8

### ఆర్‌టిసి ఎలక్ట్రికల్ బస్సు, ఇన్నోవా కారు ఢీ

# ఒకరు మృతి, పలువురికి గాయాలు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని తిరుపతి కడప రహదారిలోని రాజా నగర్ సమీపంలో తిరుపతి నుండి ఆర్టీసీ ఎలక్ట్రికల్ ఏసీ బస్సు కర్నూల్ నుండి ఇన్నోవా వాహనం ఢీకొన్న సందర్భంలో ఇన్నోవా కారులోని వారు పలువురు తీవ్ర గాయాలతో ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వివరాల మేరకు తిరుపతి నుండి కడపకు ఎలక్ట్రి కల్ ఆర్టీసీ బస్సు కడపకు వెళుతుండగా కర్నూలు నుండి తిరుపతికి మలిపెల్లికి వస్తున్న పెండ్లి వారు రైల్వే కోడూరు మండలం రాజానగర్ వద్దకు రాగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలియ జేశారు. ఢీకొన్న ఈ సంఘటన కారులో ఉన్న దాదాపు రావూరి ప్రేమ్ అనే యువకుడు మృతి చెందాడు. ఇన్నోవా కారులో ఉన్న రాజేశ్వరి ఉపేంద్ర, మహేష్ సుచిత్ర, సబిత ప్రభాకర్ అమర్ లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఎపిఐఐసి జడ్ఎంగా శ్రీనివాసమూర్తి



కడప, మేజర్‌న్యూస్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మౌళిక వసతుల సంస్థ అయిన ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా శ్రీనివాసమూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం చేపట్టిన బదిలిల్లో కడప ఎపిఐఐసి జోనల్ మేనేజర్ స్థానం ఖాళీ ఏర్పడింది. అనంతపురంకు చెందిన సోని బాధ్యతలు నిర్వహించే వారు బదిలీలో భాగంగా శ్రీనివాసమూర్తిని ఉన్నతాధికారులు నియ మించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో కొపర్తి పారిశ్రామిక వాడ మెగా ఇండస్ట్రీయల్ పార్కు ఉన్నదని ఇప్పటికి కొన్ని పరిశ్రమలు ఏర్పాటు అయి ఆయా పరిశ్రమలు తమ ఉత్పత్తులు కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఎపిఐఐసి పార్కులలో పరిశ్రమలు నెలకొల్పాలను కునే నిరుద్యోగ యువతకు, పారిశ్రామిక వేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తమకున్న సమస్యలను పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. అందరి సహాయసహకారాలతో పారిశ్రామిక అభివృద్ధికి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు చెక్కును అందచేసిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలో ప్రేమోన్మాది చేతిలో బలైన చనిపోయిన ఇంటర్ విద్యార్థిని దస్తగిరిమ్మను పెట్రోల్ పోసి నిప్పంటించన ఘటనలో మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యుల కు బుధవారం రూ.10 లక్షల రూపాయల చెక్కును జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అతిథి సింగ్. బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ అంద చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అతిథి సింగ్, పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి ఫోన్లోలో మాట్లాడించారు. సీఎం చంద్రబాబు భరోసా ఇస్తూవిద్యార్థిని తల్లికి అర్హతను బట్టి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని 9 తరగతి చదువుతున్న మృతురాలి తమ్ముడికి గురుకుల పాఠశాలలో చదివిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, బద్వేలు నియోజక వర్గం టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి, బిజెపి నాయకులు బొజ్జ రోసన్న, ఏసియన్ఎండి ప్రతాప్ కుమార్, వరప్రసాద్, నాగభూషణం, జహంగీర్ భాష, మస్తాన్‌బాబు, విజయభాస్కర్, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మృతిరాలి తండ్రితో ఫోన్లోలో పరామర్శించిన సీఎం చంద్రబాబు...**

గత శనివారంప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన మైనర్ బాలిక దస్తగిరిమ్మ తల్లిదండ్రులతో బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు ఫోన్లో పరామర్శించి ధైర్యం చెప్పారు. నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందుతుడికి తొందరగా కఠిన శిక్ష అమలుఅయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మీకు కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి 10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసామని రాష్ట్ర ప్రభుత్వ తరుపున జిల్లాఅధికారులు పది లక్షల రూపాయ ల చెక్కును మీకుఅందజేస్తారని అన్నారు. అనంతరం జిల్లా అధికారులు రూ.10 లక్షలు రూపాయల చెక్కులు అందజేశారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం






**ముగ్గురు మహిళలతో ప్రారంభం**

**మంత్రులు, ఏడుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు**

**ప్రతి పక్ష పాత్ర పోషించిన అధికార పార్టీ, టిడిపి నేతలు**

**సభలో సమస్యలను లేవనెత్తిన వైసిపి ప్రజా ప్రతినిధులు**

కడప, జిల్లా పరిషత్తు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో బుధవారం జెడ్ పి చైర్ పర్సన్ జేస్టాది శారద అధ్యక్షతన వైఎస్సార్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమీక్ష సమావేశం సాదా సీదాగా జరిగింది ఇందులో ఇన్చార్జి కలెక్టర్ అతిథి సింగ్ ముగ్గురు మహిళలతో మాత్రమే సమావేశాన్ని ప్రారంభించారు దీనికి మంత్రులు, ఏడు మంది ఎమ్మె ల్యేలు గైర్హాజరయ్యారు అయితే అధికార పార్టీ టిడిపి నేతలు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డిలు ప్రతి పక్ష పాత్ర పోషించడం గమనార్హం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన సికె దిన్నె జెడ్పీటీసీ సభ్యులు పి నరేన్ రామాంజనేయ రెడ్డి, వివిన్‌పల్లె, చక్రాయపేట ప్రజా ప్రతినిధులు పలు అంశాలను సభలో లేవనెత్తారు ముందుగా వ్యవసాయ రంగం, రైతుల సమస్యల మీద చర్చ జరిగింది అన్నమయ్య జిల్లా డిఆర్వో సత్యనారాయణ, ఈ సర్వసభ్య సమావేశా నికి హాజరయ్యారు అదితి సింగ్ తోపాటు ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు, రాజంపేట ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వరద రాజుల రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా డిఆర్వో సత్యనారాయణ, జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.పలువురు పలు అంశాలను అదితి సింగ్ దృష్టికి తీసుకు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకా లను అమలు చేస్తోంద న్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రతి స్థానిక సమస్యను తీర్చడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం 6లో

# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

**ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**భూ సమస్యల పరిష్కారంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి**






రాజంపేట, మేజర్ న్యూస్ రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాజంపేట నందలి కళాంజలి కళ్యాణ మండపం నందు సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన... రాజంపేట డివిజన్ తహసీల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు వీఆర్వో, వీఆర్ఏలతో రెవిన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా... ముఖ్యమంత్రి కార్యాలయం, సిసీఎల్ఏ కార్యాలయం పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్‌లో ఫ్రీ 8లో

# చంద్రబాబు పాలనలో ఆడబిడ్డలకు రక్షణ ఎక్కడ?

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

వార్త 8లో

# ఆలస్యంగా విధులకు హాజరు

### సమయపాలన పాటించని ఎండోమెంట్ అధికారులు
### టిడిపి కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం 11,30 నిమిషాలు సమయం గడిచిన అధికారులు విధులకు హాజరు కాలేదని, కార్యాలయం తెరవలేదని టిడిపి కడప జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు బొజ్జ మైసూర రెడ్డి డి.ఈ.కి ఫోన్ ద్వారా అడిగితే నాకు తెలియదని సమాధానం తెలపడం ఒక అధికారిగా దేనికి సంకేతం అని ,వెంటనే దేవాదాయ శాఖ కడప జిల్లా ఏసికి ఫోన్ కలవడం లేదని మండిపడ్డారు. దేవదాయ శాఖ కార్యాలయానికి పలువురు పలు విషయాలపై వచ్చి ఆఫీస్ తెరవలేదని నిరాశతో వెనుతిరిగే పరిస్థితి ఎదురైందన్నారు . విధులకు హాజరుకాని అధికారులపై ప్రభుత్వానికి సిఫారసు చేసి చర్యలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి రామ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూటం సర్కార్ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ నిర్లక్ష్యం

### పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : నాడు వైసిపి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తే.. నేడు కూటమి ప్రభుత్వంనిర్లక్ష్యం చేస్తోందని, వైసీపీ చేసింది మహా పాపమైతే.. కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపం. ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో నారా చంద్ర బాబు నాయుడుని డిమాండ్ చేయడం జరుగుతుదని, బకాయిలు ఎవరు పెండింగ్ పెట్టినా.. అవి రిలీజ్ చేసే బాధ్యత ఇప్పుడు మీపై ఉందని, వెంటనే నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ మానస పుత్రిక ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అని, మహానేత హయాంలో, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం. పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసిన గొప్ప పథకం అన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ధ్రువ కుమార్ రెడ్డి తెలియజేశారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఆర్డిఓ, ఎమ్మార్వో



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల కదిరి రోడ్డు మార్గాన బుధవారం ఉదయం జరిగిన రోడ్ ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులను ఆర్‌డిఓ అన్నపూర్ణ ప్రత్యూష భాను శ్రీ,, తహసీల్దార్ అబ్దుల్ నజీద్,ఆర్ టి సి రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ డిపోమేనే జర్ ప్రవీణ్ లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి ని వివరాలు అడిగి తెలుసుకుంటూ పరామర్శించారు. అనంతరం వైద్యులతో వారు మాట్లాడుతూ అత్యవసర చికిత్స, మెరుగైన చికిత్స కోసం కడప, కర్నూల్ ఆసుపత్రులకు వెళ్లే వారికి ఆర్‌డి ఓ భాను శ్రీ సంబందించిన ఆసుపత్రి అధికారులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది క్షతగాత్రుల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తగిన మోతాదులో పురుగు మందులు చల్లాలి

### మైదుకూరు ఏడిఏ కృష్ణమూర్తి




రాజుపాళెం, మేజర్‌న్యూస్: పంటలకు ఉపయోగించే పురుగు మందులు అవసరం మేరకు ఉపయోగించాలని మైదుకూరు ఏడిఏ కృష్ణ మూర్తి పేర్కొన్నారు. బుధవారం పొట్టిపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు సాగైనా కంది పంటను పరిశీలించారు పైర్లకు విచక్షణ రహితంగా పురుగుమందులు పిచికారి చేయవద్దని రైతులకు సూచించారు. పంటపై పురుగు ఉధృతి ఏ మేరకు ఉన్నది గమనించాలన్నారు అందుకు అనుగుణంగా పురుగుమందులు పిచికారి చేయాలన్నారు అదే విధంగా రసాయనకి ఎరువులుతగిన మోతాదులో పంటలకు అందించాలన్నారు. తక్కువ పెట్టుబడి తో వ్యవసాయ అధికారులు అందించే సూచనలు సలహాలుపాటించిమంచిదిగుబడులనుసాధించాలన్నారు.కంది సాగులో చేయాల్సిన సస్యరక్షణలను వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జయ కృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వేంపల్లెలో పర్యటించాలి

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలోని వేంపల్లెలో పర్యటించాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో మాజీ సిఎం పులివెందులను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ప్రగల్భాలు పలికారన్నారు. వేంపల్లెలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని, జడ్పీ హైస్కూల్ భవనాలు, పార్కు, ప్రభుత్వ ఆసుపత్రి, ఫైర్ స్టేషన్ స్టేషన్ భవనాలన్ని నాసిరకంగా ఉన్నాయని, మాజీ సిఎం వైఎస్ జగన్ ఒకసారి వేంపల్లెకు విచ్చేసి.. వీటిని పరిశీలించాలని కోరారు. మీ పాలనలో వేంపల్లె పట్టణాభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుస్తాయని హితవు పలికారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటిలకు ఎంపిక




వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ఖోఖో పోటిలకు ఎంపికైనట్లు కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో విధ్యార్థి పి.ధర్మప్రభాకర్ రెడ్డి రానించి తమ ప్రతిభను చూపారన్నారు. తమ పాఠశాల చదువులతో పాటు క్రీడల్లో కూడా రానించేలా విధ్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని కరెస్పాండెంట్ వెల్లడించారు. అలాగే ఎంపికైన విధ్యార్థి పట్ల ఆయనతో పాటు డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, పిఇటి కృష్ణ ప్రసాద్ అభినందించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలంలోని గొల్లపల్లె గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి పి. ప్రసన్న , కెవికె శాస్త్రవేత్త శ్రీ విద్య పాల్గొని అరటిలో వచ్చు కుళ్ళు తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్లోక్లోరైడ్ మందును మొదళ్ల దగ్గర తడపాలన్నారు. పసుపులో బొల్బడాల తెగులు నివారణకు మెటాలాక్సిల్ 2 జి.ఎం. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మినుము పంటను పరిశీలించగా తెల్లదోమ, పచ్చదోమ నివారణకు అసిటామెప్రైడ్ అనే మందును 2 జి.ఎం. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని మరియు నీలం, జిగురు అట్టలు ఎకరాకు పది చొప్పున ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చేత వేప కషాయం చేయడం రైతులకు నేర్పించి ఆచరించాలని సూచించారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి జాఫర్ షరీఫ్



.కలసపాడు మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టంపై రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని కలసపాడు మండల వ్యవసాయ అధికారి జాఫర్ షరీఫ్ పేర్కొన్నారు బుధవారం కలసపాడు రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ అధికారి వ్యవసాయ శాఖకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలుసుకోవాలన్న పౌరులు రైతులు సమాచారం కొరకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే తగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులకు ఉందని ఆయన తెలిపారు సమాచారం కొరకు దరఖాస్తు చేసుకుని పొందగలరని పౌరులు అడిగే సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత సంబంధిత వ్యవసాయ అధికారులపై ఉందని తెలియ చేయడం జరిగింది. రైతులు తమ కు అవసరమైన సమాచారం కొరకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే తగిన విధంగా స్పందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల రైతులు పాల్గొన్నారు.

# పాత రామాపురంలో పొలం పిలుస్తుంది

### మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని పుల్లారెడ్డి పల్లె గ్రామా పంచాయతీలో పాత రామాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యస్.జాకీర్ షరీఫ్ తెలిపారు.మండలంలోని రైతులకు వరి పంట యాజమాన్యంలో సూచనలు ఇవ్వడం జరిగింది, వరి పంట పొట్ట దశలో ఉన్నది కనుక మరియు వర్షాలు పడడం వలన మాని పండు లేదా కాటుక తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 ఎం.ఎల్ లీటర్ నీటికి లేదా ప్రోపికొనజోల్ 1 ఎం.ఎల్ లీటర్ నీటికి కలిపి వర్షం తగ్గిన తర్వాత పిచికారి చేసుకొనవలెను. అగ్రికల్చర్ అధికారుల సహకారంతో పంటల సాగుకు అనువైన వాతావరణం ఉండేలా చూసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి.పావని ఏపీ. సి. ఎన్. ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

### అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కన్వీనర్



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు బుధ వారం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ కోట పాటి సుబ్బమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లా వాసి ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు ఉమ్మడి కడప జిల్లా నందు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని పరిశ్రమ ఏర్పడితే విద్యార్థులకు, మహిళలకు, ఇతరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆమె తెలియజేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ త్వరగ తిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంత వాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు

# శాఖరాజుపల్లెలో రెవిన్యూ గ్రామసభ

### మండల తాసిల్దార్ మురాషావలి



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం శాఖరాజుపల్లి, గ్రామ పంచాయతీ, మోహిద్దీన్ సాహెబ్ పల్లె గ్రామంలో బుధవారం మండల తహసిల్దార్ మురాషావల్లి ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ మురాషావల్లి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి వచ్చిన భూ సమస్యలపై పరిష్కారం చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో వీఆర్వో శివ శంకర్, గ్రామస్తులు రెవెన్యూ,సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఎంఆర్‌పిఎస్ ప్రచార రథం ప్రారంభం



పీలేరు మేజర్ న్యూస్ ఎంఆర్‌పిఎస్‌ఎంఎస్‌పి గ్రామ కమిటీలను వేగవంతంగా బలోపేతం చేయాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ స్పష్టం చేశారు పీలేరు నియోజకవర్గం ఎంఎస్పి ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎం.ఆర్.పి.ఎస్ ప్రచార రథాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, విశిష్ట అతిథులుగా ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగ, టిడిపి రాష్ట్ర బీసీ సాధికార సమితి పురం రామమూర్తి హాజరై పీలేరు పట్టణం బండ్ల వంకలో మాతమ్మ ఆలయం దగ్గర అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ప్రచార రతాన్ని ప్రారంభించి బండ్లవంక నుండి కోటపల్లి క్రాస్ నాలుగు రోడ్ల కూడలి పీలేరు పట్టణ పుర వీధుల్లో ప్రచార రథంతో పాటు మహిళలచే కోలాటం భజనలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా జననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎం.ఆర్.పి.ఎస్.ఎం.ఎస్.పి నూతన గ్రామ కమిటీల నిర్మాణాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్ఛార్జ్ ముల్లంగి రెడ్డప్ప, ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జి వెంకటరమణ, ఎంఆర్‌పిఎస్ పీలేరు మండల ఇన్చార్జి గంటపార చరణ్‌కుమార్, ఎం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షులు పీలేరు బండ్ల వంక పివి రమణ, కేవీ పల్లి మండలం వగళ్ల ఆదినారాయణ, ఎంఆర్ పి ఎస్ యువ నాయకులు రెడ్డికుమార్, నరసింహ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు రమణ, నాగరాజ, రమణ, విద్యార్థి నాయకులు రాజశేఖర్, వీహెచ్పిఎస్ నాయకుడు, ఎంఈఎఫ్ నాయకులు రవిశ్వరయ్య, భాస్కర, రాము, మత్తయి, నందు, మనీ, రమణ మహిళలు అంజమ్మ శకుంతల విజయ శ్యామల లక్ష్మీదేవి భూదేవి పాపులమ్మ చంద్రమ్మ పాల్గొన్నారు

# ఆపరేషన్ చేసిన 150 మందికి వైద్య పరీక్షలు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం శ్రీ శ్రీ శ్రీ ఆరెమ్మ దేవాలయం నందు యర్రపు రెడ్డి సుబ్బారెడ్డి, యర్రపు రెడ్డి లక్ష్మీ దేవమ్మ ల జ్ఞాపకార్థం శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి వారి సహకారంతో కడప జిల్లా వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి యర్రపు రెడ్డి ఆరం రెడ్డి ఆధ్వర్యంలో మూడవ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య శిబిరం నందు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అందులో 20 మందికి శుక్లాలు ఉన్నట్లు నిర్ధారించామని కంటి వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ డాక్టర్ హిమజ లు తెలిపారు. అనంతరం కంటి వైద్య శిబిరం నిర్వాకులు జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరం రెడ్డి మాట్లాడుతూ సుండుపల్లి మండలం వ్యాప్తంగా రెండు మార్లు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించామని 150 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని వారి నెలవారి చికిత్స నిమిత్తం ఆరెమ్మ దేవాలయం నందు స్పెషల్ క్యాంపులు పెట్టి వైద్య పరీక్షలు నిర్వహించమని అందులో భాగంగానే గత నెల క్రితం జరిగిన ఉచిత కంటి ఆపరేషన్లు పేషెంట్లకు ఇవాళ పరీక్షలు నిర్వహించి ఇంకా మండలంలో ఎవరైనా కంటిచూపుతో ఇబ్బంది రోగులకు ఉచిత చికిత్స అందించాలని ధ్యేయంతో మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామని అన్నారు. రోగులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామా జయచంద్ర, అరవింద హాస్పిటల్ ఆర్గనైజర్ గౌరీ శంకర్, ఓంకార్ పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం అనంత రాజుపేట, రాఘవ రాజపురం రాచపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైల్వే కోడూరు సుధాకర్ విత్తన శుద్ధి ద్వారా తెగుళ్లను సమర్ధ వంతంగా నియత్రించి మంచి దిగుబడులు పండవచ్చునని తెలియా చేశారు. ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ సందీప్ నాయక్ అరటి, బొప్పాయి, మామిడిలో అధిక దిగుబడులు సాధించుటకు తీసుకొవాల్సిన జాగ్రత్తలు తెలపడం జరిగింది. బొప్పాయిలో కంచె పంటలుగా జొన్న, మొక్క జొన్న, అవిసె వేయడం ద్వారా, పసుపు జిగురు పళ్లెంలను ఎకరా కు 10 ఏర్పాటు చేయడం ద్వారా వైరస్ తెగుళ్ళ ను సమర్థ వంతంగా అరికట్ట వచ్చునని తెలిపారు. పంటలను పరిశీలించి చీడ పీడాలకి నివారణ చర్యలు రైతులకి తెలపడం జరిగింది. మామిడి, అరటిలో ఫ్రూట్ కవర్లను వాడటం ద్వారా పురుగుల నుండి రక్షణతో పాటు మంచి నాణ్యమైన దిగుబడులు పొంద వచ్చు నని తెలిపారు. కార్యక్రమంలో విహెచ్ఎలు లక్ష్మి నారాయణ, గంగాధర్ పశు సంవర్ధక శాఖ సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం : డిఈ




పీలేరు మేజర్ న్యూస్ పీలేరు పట్టణంలోని ఎల్‌బియస్ రోడ్డులో అయ్యప్ప రెడ్డి కాలనీ, ఇందిరానగర్, అజంతా మిట్ట, రైల్వే గేటు వరకు వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని డిఈ ముని చంద్ర నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌విఎస్ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనులు, రోడ్డు మధ్యలో పిల్లర్‌ల నిర్మాణం జరుగు తున్నందున హిటాచీలో కరెంటు స్తంభాలకు తగిలే ప్రమాదం ఉన్నందున విద్యుత్ స్తంభాలను విద్యుత్ తీగలను మార్పు చేస్తున్నందున విద్యుత్ సరఫరా ఎక్కువగా ఉండదని వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

# పేద మహిళకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పేద మహిళకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసిన రైల్వేకోడూరు ఎంపీడీవో నాగార్జున రావు రైల్వేకోడూరుకు చెందిన పేద మహిళ వీణావతి భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నామని సాయం చెయ్యమని ఎంపీడీఓ నాగార్జున రావు కోరగా స్పందించిన ఎంపీడీఓ తమ తరపున బియ్యం బస్తా, విజయవాడకు చెందిన రమేష్ వారిని సంప్రదించి వారి సహాయంతో రైల్వే కోడూరుకు చెందిన గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి ద్వారా ఆమెకు రూ.2500 విలువైన నిత్యావసర సరుకులు ఈ రోజు పేద అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఎంపీడీఓ నాగార్జునరావుకి పేద మహిళ వీణావతి కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల వద్ద తిరుమల వైన్ షాప్, ఎత్తివేయాలని సిఐటియు ధర్నా



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరులో ఒంటెల్ సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద తిరుమల వైన్ షాప్ పెట్టొద్దని, నివాస ప్రాంత ప్రజలు, కాలేజీ విద్యార్థులు స్థానిక మహిళలు కలిసి సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, ఆధ్వర్యంలో షాపు వద్ద నిరసన వ్యక్తం చేసి, మూసి వేయడం జరిగినది. షాపు యజమానుల తో, వాగ్వాదం జరిగింది. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా ఎక్సైజ్ ఆపిస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, 100 మీటర్ల దూరం కూడా లేదని, ఈ ప్రాంతం దారి నుండే, సాయి డిగ్రీ కాలేజీ, ఎస్వీ జూనియర్ కాలేజీ, విద్యార్థులు పోవడం వలన, తాగుబోతుల వలన, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. తక్షణం మద్య షాపును తొలగించాలని ఎక్సైజ్ సిఐకి, సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. వారి స్పందిస్తూ, అక్కడ తాత్కాలికంగా షాపు ఏర్పాటు చేశామని, పది రోజులు తర్వాత తొలగిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు 500 మీటర్లు లేదని, 100 మీటర్లే లోపల ఉందని అంగీకరించారు. కోడూరులో 11 షాపులు వస్తే రెండు షాపులు మాత్రమే, అర్హతమైన అన్నారు. చట్టపకారం అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, గోవింద్, స్థానిక నివాసి, జనసేన నాయకులు కిషోర్, జి.సాయి, నాగయ్య, అమరు, డిగ్రీ కాలేజీ విద్యార్థులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నేడు రేషన్ డీలర్ల జిల్లా సమావేశం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రేషన్ డీలర్ల అసోసియేషన్ అన్నమయ్య జిల్లా సమావేశం గురువారం మదనపల్లి పట్టణం సిఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సమస్యలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత,గౌరవ వేతనం, ఎండియు వ్యవస్థలపై, రేషన్ డీలర్ల సమస్యలను వివరించడం జరుగుతుం దన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రేషన్ డీలర్ల వ్యవస్థకు అండగా నిలిచారని,రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తారని వారి ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డి.వి. లీలా మాధవరావు, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, తంబళ్లపల్లె టిడిపి ఇంఛార్జ డి.జయచంద్రా రెడ్డి,స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ తదితరులు హాజరవుతారన్నారు. సమావేశానికి జిల్లాలోని రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమా వేశంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మదనపల్లె పట్టణ అధ్యక్షులు ఇమాం ఖాసీం, రూరల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, మండల ఉపాధ్య క్షులు ముంతాజ్, ఈ.సి.మెంబర్ డి.కవిత, గౌరవ సలహాదారులు కె.కళాధర్, జె.మురళి, మహేశ్వర, వై.అంజనప్ప పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో డెవోప్స్, ఏఐపై విజనరీ కమ్యూనిటీ వర్కుషాప్



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు డెవోప్స్,ఏఐపై స్టూడెంట్స్ విజనరీ కమ్యూనిటీ వర్కుషాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి.జగదీష్ కుమార్, సీనియర్ మేనేజర్,దేవోప్స టీసీఎస్,హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెవోప్స మరియు ఏఐతో దాని ఏకీకరణపై తన విస్తృతమైన పరిశ్రమ పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. నేటి వేగవంతమైన సాంకేతికతతో నడిచే ప్రపంచంలో కంపెనీలు సాఫ్ట్‌వేర్ సేవలను వేగంగా మరింత సమర్ధవంతంగా తక్కువ లోపాలతో అందించడానికి నిరంతరం ఒత్తిడికి గురవుతున్నాయి. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను ఐటీ కార్యకలాపాలతో కలపడం వేగంగా మరింత విశ్వసనీయ మైన ఉత్పత్తి డెలివరీని ఈ డెవోప్స అనుమతిస్తుందన్నారు. అనేక కంపెనీలు, టెక్ దిగ్గజాల నుండి చిన్నస్టార్టప్‌ల వరకు, పోటీతత్వాన్ని పొందేందుకు (డెవోప్స) డెవోప్స‌ను స్వీకరించాయని, అమెజాన్,నెట్ ప్లిక్ ఫేస్బుక్ వంటి ప్రముఖ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ డెలివరీ పైప్‌లైన్‌లను డెవోప్స (డెవోప్స) ప్రాక్టీస్‌ల చుట్టూ నిర్మించాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథం, అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్, కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన బిసి పాఠశాల విద్యార్థినులు



నందలూరు, మేజర్‌న్యూస్ : ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన ఆటలపోటీలలో నందలూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, విద్యార్థినులు తమ ప్రతిభ చాటారు. అండర్ 19 విభాగం 200 మీటర్ల పరుగు పందెంలో పి.వర్షిత, 1500 మీటర్ల పరుగు పందెంలో సి.హేమలత, 4 కె పరుగు పందెములో కె.ఆశ, డిస్క్ త్రోలో ఎస్.నిత్య, జావెలిన్‌త్రో లో ఎమ్.యోగి ప్రభ, షాట్ పుట్ లో ఎస్.నిత్య, ఖో-ఖో లో పి.సాయి హారిక, పి.సాయి సారిక, ఎస్.నిత్య, పి.వర్షిత, కె.ఆశ, పి.వనిత, క్రికెట్‌లో సి.హేమ లత, చెస్‌లో ఎస్.పవిత్ర మరియు పి.తనూజ, హ్యాండ్ బాల్‌లో కె.ప్రతిభ ఎస్.నిత్య, త్రో బాల్ లో కె.ప్రతిభ, టెన్నికోయిట్ లో బి.గ్రీష్మ, జి.మాధురి, వాలీ బాల్ లో టి.తేజ అండర్ 17 విభాగంలో కబడ్డీలో ఎమ్.అమృత, కార్రమ్స్ లో సి.రేఖ, క్రికెట్ లో వి.భవ్య శ్రీ మరియు బి.భవ్య శ్రీ, అండర్ 14 విభాగంలో కబడ్డీలో వై.సంజన, కార్రమ్స్ లో ఎల్.దివ్య శ్రీ. ఇంతమంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావటం వ్యాయమ ఉపాధ్యాయురాలు కె.జి సునీత కృషి ఫలితం అని, సునీత రాష్ట్ర స్థాయి కోచ్‌గా ఎంపికైనందుకు ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వరి కొనియాడారు. క్రీడలకు ఎన్నికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినులు, పాఠశాల కళాశాల విద్యార్థినులు అభినందనలు తెలియజేశారు.

# తప్పుడు ప్రచారంతో వేధింపులకు గురిచేస్తున్నారు

## - ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేసిన వాణి



మదనపల్లె, మేజర్ న్యూస్ : తనను అసభ్యంగా చిత్రికరిస్తూ వాట్సప్, ఫేస్‌బుక్ సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అంగళ్లుకు చెందిన వాణి తెలిపారు. మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్వచ్ఛంద సంస్థలు, కొన్ని మానవ హక్కుల సంఘాల పేరుతో కొంతమంది మహిళలు చేస్తున్న మోసాలు,వారి ప్రవర్తనపై ది మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో వాణి పలు ఆరోపణలు చేశారు. తన పరువుకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కోర్టును ఆశ్రయించడం జరుగుతుందని తెలిపారు. తనపై చేసిన ఆరోపణలతో మనస్తాపం చెందడం జరిగిందని, దీనిపై కురబల కోట మండలం ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. పోలీసులకు తనపై జరిగిన దుష్ప్రచారం పైన సాక్ష్యాలను పోలీసులకు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. కొంతమంది తనను చంపేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు చేశారు. తనకు ఏదైనా జరిగితే ఆ మహిళలదే బాధ్యత అన్నారు. పోలీసులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యవహరిస్తాం

## ఎక్సైజ్ సిఐ మల్లికా



రాజంపేట, మేజర్‌న్యూస్ ప్రభుత్వ నిబంధనల మేర తాము వ్యవహరిస్తామని, నూతన మద్యం పాలసీలో ఉన్న విధానాలని తమ అనుసరిస్తామని రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లికా తెలియజేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఎండోమెంట్ పరిధిలో ఉండే దేవాలయాలకు, పాఠశాలలకు వంద మీటర్ల దూరం తప్పనిసరి పాటించే నిబంధన ఉందని, పంచా యతీలకు మున్సిపాలిటీలకు ప్రత్యేక విధివిధానాలు ఉంటాయని, బెల్ట్ షాపులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని, అలా ఏ షాపు వారైనా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండదని, షాపులు పొందిన వారు ప్రభుత్వం నిబంధనలను పాటిస్తూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆమె తెలియజేశారు.

# ఇసుక క్వారీనీ ఆకస్మిక తనిఖీ చేసిన సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



నందలూరు, మేజర్‌న్యూస్ నందలూరు మండలంలోని టంగుటూరు ఇసుక రీచ్(క్వారీ)ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ టంగుటూరు ఇసుక రీచ్‌కు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. టంగుటూరు ఇసుక రీచ్ నుంచి రోజు వారి ఎంత ఇసుకను తరలిస్తున్నారు, ఎవరెవరు తీసు కెళుతున్నారు, వంటి వివిధ ప్రశ్నలను ఇసుక రీచ్‌ను నిర్వహించే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ మన జిల్లాలో పక్కాగా అమలు అవ్వాలని, ఇందులో ఎటువంటి అవకతవకలకు తావివ్వరాదని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నందలూరు మండల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఎస్ జి ఎఫ్ అండర్ 17 హాకీ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ నందు 23-9-24 జరిగాయి. ఈ సెలక్షన్స్‌లో సీ జాస్మిన్ 9 వ క్లాస్ అత్యధిక ప్రతిభ కనబరిచి నెల్లూరు నవంబరులో జరిగే హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ నీలకంఠ రావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం




మదనపల్లె,మేజర్ న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర ఆదేశాల మేరకు గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకులు బండపల్లి సుభద్ర ఆధ్వర్యంలో శ్రీకృష్ణ చైతన్య నర్సింగ్ కాలేజీ నందు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.కేశవ రెడ్డి హాజరై మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆకలి తగ్గిపోతుంది నిద్రపట్టదు, అల్సర్లు, క్రాప్స్ వస్తాయని,జ్ఞాపక శక్తి తగ్గిపోతుందని, మానసిక ఒత్తిడిని లోనవుతారన్నారు. డాక్టర్ సుమన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైతే అసలైన ఆనందాన్ని, విలువైన సమయం కోల్పోవడం, కోపంగా దురుసుగా ప్రవర్తించడం, ప్రమాదాలకు గురికావడం లాంటివి జరుగుతాయన్నారు. ఇంజక్షన్ల ద్వారా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఉంటుంది మాదకద్రవ్యాలు కేంద్రం నడివ్యవస్థ శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం తీసుకోవడం మొదలవుతుందని సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో సైకి యాట్రీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మీ అన్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పి.కేశవరెడ్డి, బి.రామ్మో హన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, డాక్టర్ వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

# అవినీతి అంగన్వాడీ టీచర్ మాకొద్దు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ అవినీతి అంగనవాడి టీచర్ మాకొద్దు.. ఆమెను తొలగించకపోతే మా పిల్లలని అంగన్వాడి సెంటర్‌కు పంపం.. పిల్లలకు అందించాల్సిన కాలం చెల్లిన పౌష్టికాహారాన్ని అందిస్తుంది.. కొత్తగా వచ్చిన స్టాక్‌ను మాత్రం దుకాణదారులకు అమ్మేస్తుందని ఉప్పులూరు వాండ్లపల్లి గ్రామస్తులు అంగన్వాడీ టీచర్‌పై ఆరోపణలు చేశారు.. తంబళ్ల పల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరు పొందిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి సొంత అక్కకు అంగన్వాడి పోస్ట్ ఇవ్వడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. తంబళ్లపల్లి మండలం, గోపిదిన్నె గ్రామం, ఉప్పు లూరి వాండ్లపల్లి, కొత్తపల్లి, బళ్లాపురం వాండ్ల పల్లి పరిధిలో ఉన్నటువంటి అంగన్ వాడి కేంద్రంలో పని చేస్తున్న టీచర్పై గ్రామస్థులు జిల్లా అధికారి ప్రాజెక్టు డైరెక్టర్, సీడీపీఓ లకు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుల మేరకు మంగళవారం ప్రాథమిక విచారణలో భాగంగా విచారణ చేశారు. విచారణలో లబ్ది దారులకు, ఫిర్యాదు దారులకు, గ్రామస్థులకు నేడు హుటా హుటిన విచారణ కు వస్తున్నాను అని చెప్పి సీడీపీఓ విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ లో లబ్ది దారులను విడివిడిగా విచారణ చేశారు.. గ్రామస్తులు మాత్రం టీచర్ గా పదోన్నతి కల్పించడంలో గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా గత ప్రభుత్వం హయాంలో పకడ్బందీ గా ప్రమోషన్ కల్పించుకున్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో జాబ్ కాలెండర్ ప్రకారం విధులు నిర్వహించలేదు.లబ్దిదారూలతో సక్రమంగా ప్రవర్తించకుండా, నాణ్యమైన సరుకులను ఇవ్వకుండా పాత సరుకులను ఇస్తున్నారని అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లారు. పిల్లలను పాఠశాలలో పెట్టి తమ సొంత పనులు చేసుకుంటున్నారు. టీచర్ ప్రవర్తన ను గమనించిన గ్రామస్తులు, అధికారులకు మాకు ఈ టీచర్ వద్దు అని విచారణ లో వ్రాత పూర్వకంగా రాసి తీర్మానించడం జరిగింది. గ్రామస్థుల తీర్మానము మేరకు



నూతన అంగన్ వాడి టీచర్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మా పిల్లల్ని పాఠశాలకు పంపము అని తెలియచేశారు. ఈ సమస్య మీద వెంటనే తగు చర్యలు తీసుకోక పోతే విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అంగన్వాడీ టీచర్ కు తంబళ్లపల్లి మండలంలోని పలుఅంగన్వాడి సెంటర్ల నుంచి టీచర్స్ వచ్చి తాము యూనియన్ మహిళా నాయకురాలు అంటూ మద్దత్తు తెలిపారు.. విచారణకు హాజరైన సిడిపిఓ వారిని ఎందుకు వచ్చారని ఏమాత్రం ప్రశ్నించ లేదు.. కనీసం లీవు అయినా పెట్టారా అని అడిగిన పాపాన పోలేదు.. అంగన్వాడి సెంటర్స్ నందు పిల్లలని వదిలేసి వచ్చారా.. మీరు కూడా ఈ టీచర్ లాగానే ప్రవర్తిస్తున్నారా అంటూ గ్రామస్తులు వారిపై మండిపడ్డారు.. ఈ ఘటనపై అన్నమయ్య కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ తంబళ్లపల్లి, గ్రామస్థులు వెంకట్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, వీరాంజనేయులు, రవి నాయక్, సుధాకర్ నాయక్, ఉత్తన్న, గంగరాజు, రెడ్డెప్ప నాయక్, ఉత్తమ్ రెడ్డి, లక్ష్మన్న నాయక్, వి. రమణా రెడ్డి, శ్రీరాములు రెడ్డి ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోదండ రాముని కళ్యాణం



బద్వేల్, మేజర్‌న్యూస్ : గోపవరం మండలం చెన్నవరం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పట్టాభిరామ స్వామి దేవాలయం నందు మండల పూజా కార్యక్రమం సందర్భంగా బుధవారం కోదండరాముడు కళ్యాణాన్ని వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు పురోహితులు వేకువ జామున నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజ కార్యక్రమం నిర్వహించి స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం, నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పండితులు మరియు ప్రముఖులు మాట్లాడుతూ జిల్లా నలుమూలలలో ఎక్కడ కూడా లేని విధము గా భద్రాచలంలో ఉన్న పట్టాభిరామ స్వామివారినే ఇక్కడ ప్రతిష్టించడం జరిగినది, స్వామివారిని దర్శించుకోవడం వలన, కళ్యాణం,ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు అని తొలగిపోయి మనసుకు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని,కావున భక్తులందరూ కూడా ఈ స్వామివారిని దర్శించుకోవడం వలన అందరికీ మంచి జరుగుతుంది, పట్టాభి రామస్వామి వారిని ప్రతి ఒక్కరు కూడా దర్శించుకుని మీ మనసుల సంకల్పం చేసుకోవలసినదిగా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు తెలియజేశారు, పూర్వం రోజుల్లో ఇక్కడ స్వామివారి పటం ఒకటే ఉండేదని స్వామివారి పటం చూసి మనసులో సంకల్పం చేసుకొని బయలుదేరితే ఎంతటి విషయం లో కూడా దిగ్విజయంగా విజయం చేకూరుతూ ఉండేదని వేద పండితులు తంగి. సత్యనారాయణ శర్మ గారు, శ్రీశ్రీ పెంచలయ్య స్వామి గారు తెలియజేశారు తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య సేవలతో ఆరవ వార్డును చుట్టుముట్టిన అధికారులు

### ఆరోగ్య స్థితిగతుల పరిశీలన ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**సూర్య వార్తకు స్పందన**



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డులో ప్రజల ఆరోగ్య స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలిస్తూ, ప్రత్యేక హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి, వైద్య సేవలను అందిస్తూ అధికారులు ఈ ఆరో వార్డును చుట్టుముట్టడం జరిగింది. బుధవారం సూర్య దినపత్రికలో ముద్దనూరులో డెంగీ జ్వర లక్షణాల వాతావరణం అనే శీర్షికతో వార్త ప్రతికమైన విషయం తెలిసిందే. దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో స్పందించారు. ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి ఆరవ వార్డుకు విచ్చేసి ఇక్కడి పరిసరాలను, క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వారితో మాట్లాడారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరిష్మా ఇక్కడి ఆరో వార్డులో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. రక్తపరీక్షలను చేయించారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో ఇక్కడి పరిసరాలను పరిశీలన చేయించారు. ప్రత్యేక వైద్య సేవలను అందించారు. అనంతరం ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి, ముద్దనూరు ప్రభుత్వ వైద్యురాలు కరిష్మా, ఇక్కడి ఎస్ వి గిరి కాలనీలోని వీధుల్లో తిరిగి, పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్య సేవలతో పాటు అవగాహనను కూడా కల్పించారు. ఈ కాలనీలో దోమలు, పందులు ఎక్కువగా ఉన్నాయని ఇక్కడి స్థానికులు ఎంపీడీవో ముకుందా రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. దోమల నివారణకు పాగింగ్ చేయాలని, పందుల యజమానులను పిలిపించి ఊరికి దూరంగా తరలించాలని పంచాయతీ కార్యదర్శి నరసింహులు ను ఆదేశించారు. ఈ కాలనీలోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఏఎన్ఎం ఇందిరమ్మ, ఆశా కార్యకర్తలు భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం-అదుపు తప్పి లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు

### 20 మందికి గాయాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి మురళి, సీఐ జీవన్ గంగనాథ్ గాయపడిన వారిని పరామర్శించిన స్థానిక ప్రముఖులు





పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్: పులివెందుల కదిరి ప్రధాన రహదారిలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కోగా అదుపు తప్పి ఆర్టీసీ బస్సులోయలో పడిన సంఘటన చోటు చేసుకుంది. దాదాపు 20మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనం ద్వారా వైద్య చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన తక్షణమే పులివెందుల డిఎస్పి మురళి, సీఐ జీవన్ గంగానాథ్ బాబు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాద విషయాలను పరిశీలించారు. ఈ ప్రమాద విషయాలు తెలుసుకున్న పులివెందుల స్థానిక ప్రముఖులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సింహాద్రిపురం మండల టిడిపి ఇన్‌చార్జి మా రెడ్డి జోగిరెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,జెసిఎస్ ఇంచార్జ్ పార్లపల్లి కిషోర్, ఇతర నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద విషయాల పట్ల స్థానికులను పోలీసులను అడిగి తెలుసుకుంటూ, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రతి ఒక్కరిని పరామర్శిస్తూ ప్రమాదంలో గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్సలు అందించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ఏది ఏమైనప్పటికీ పులివెందుల కదిరి ప్రధాన రహదారిలో బస్సు ప్రమాదానికి అసలైన కారణాలు అతివేగంగా రావడం మైలేజీ కోసం న్యూట్రల్ చేయడం నిర్లక్ష్యపుగా డ్రైవింగ్, మలుపుల వద్ద సరైన సూచికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రోడ్డుకు ఇరువైపులా సేఫ్టీ వాల్స్ లేకపోవడం, మలుపుల వద్ద ఒక వాహనాన్ని క్రాస్ చేసేందుకు ఉత్సాహం చూపడం, ఇలాంటివన్నీ బస్సు ప్రమాదాలకు కారణంగా కనిపిస్తున్నాయి. కానీ



తరచూ ఆ ప్రాంతంలో జరిగే ప్రమాదాలుగా చెబుతున్న స్థానికులు, ఇదే చోట చాలా ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోయారు, కానీ బుధవారం జరిగిన బస్సు ప్రమాదంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకపో వడంతో అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ప్రమాదాలు తరచూ జరగకుండా సరైన సేఫ్టీ తీసుకోవాలని తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గాయపడిన వారి బంధుమిత్రులు స్థానిక నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### పులివెందులను ఎవరు అభివృద్ధి చేశారు ప్రజలకే తెలుసు

### మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఎన్నికలకు ముందు టిడిపి అధికారంలోకి వస్తే పులివెందులలో పాడాను కొనసాగిస్తామని టిడిపి నాయకులు చెప్పడం జరిగిందని పాడా ఇప్పుడు ఎక్కడ అని,పులివెందులలో అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ లు మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో వివిధ అభివృద్ధి పనుల్లో వందల కోట్లు ఖర్చుపెట్టిన మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించడం పద్ధతి కాదన్నారు. పులివెందులను ఎవరు అభివృద్ధి చేశారు అన్నది ప్రజలకు తెలుసునని టిడిపి ప్రభుత్వం వల్లే పులివెందుల అభివృద్ధికి రావాల్సిన నిధులు 200 కోట్లు వెనక్కి వెళ్లాయి అన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆ నిధులను వెనక్కి తెప్పించి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అభివృద్ధికి డబ్బులు తేవడం చేతకాదు గాని ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికే అనర్హుడని ఆయన దజ్వమెత్తారు. నిధులు తేవడానికి సత్తా లేనప్పుడు విమర్శలు చేయడం మానుకుంటే మీ ఎమ్మెల్సీ పదవికి ఓగౌరవం ఉంటుందన్నారు. ఒక్కసారి కౌన్సిల్ మీటింగ్కు హాజరై పులివెందులలో జరిగిన అభివృద్ధి పనులపై చర్చించు కో వచ్చు అన్నారు.ఆఖరికి 15 ఫైనాన్స నిధులను కూడా వెనక్కి కట్టమని ప్రభుత్వం పంపించిన కాగితాలను చూస్తే సిగ్గుచేటు అనిపిస్తుంది మీ ప్రభుత్వానికి అన్నారు. అలాగే పులివెందులలో వీధిలైట్లు వెలగడం లేదని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సుద్దా అబద్దాలు చెబుతూ ఉంటే నవ్వొస్తుందని వారన్నారు. రింగ్ రోడ్లలో వీధిలైట్లు వెలగకపోతే ఆర్ అండ్ బి అధికారులదేబాధ్యతని ఆ మాత్రం తెలియని ఎమ్మెల్సీ పదవి మీకెందుకని ఆయన విమర్శించారు. ఇలా ప్రతిసారి ఏది నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్ముతారని బ్ర మలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉన్నారన్నారు. మీకు తెలియకపోతే మున్సిపల్ ఆఫీస్ కి వస్తే అన్ని విషయాలు వివరంగా మీకు తెలియజేస్తామన్నారు. రాంగోపాల్ రెడ్డికి కౌన్సిల్ బాడీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కౌన్సిలర్లు కరోనా టైములో సొంత నిధులతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం మీకు కనిపించలేదా అన్నారు. కరోనా టైములో మీరు ఇంటి నుండి బయటకు కూడా రాలేదని వారన్నారు. అలాగే మెడికల్ కాలేజ్ గురించి కూడా శుద్ధ అబద్ధాలు ఆడుతున్నాడని వారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీకి ప్రథమ సంవత్సరానికి సంబంధించిన అన్ని ఎక్విప్మెంట్స్ సిద్ధం చేసే కాలేజీ ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం దృష్టిలో పెట్టుకుని మెడికల్ కాలేజ్ కట్టడం జరిగిందన్నారు. కానీ అది కొంతవరకు ఇంకొంత నిధులు ఇస్తేపూర్తవుతుందన్నారు. చేతనైతే నిధులు తెప్పించి మెడికల్ కాలేజీని పూర్తి చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీ సంబంధించి వివిధ పన్నుల రూపంలో డబ్బులు ప్రభుత్వానికి జమ చేస్తున్నామని మున్సిపాలిటీ కి కావాల్సిన నిధులు తెప్పించే చిత్తశుద్ధి మీకు ఉండాలన్నారు. ఇకనైనా చేతకాని మాటలు మానుకొని మీ అధిష్టానం దగ్గర అభివృద్ధికి కావలసిన నిధులు వెంటనే తెప్పించాలన్నారు. అలాగే బిజెపి నాయకులు కూడా రాంగోపాల్ రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మి విమర్శించడం తగదన్నారు. కూటమి ప్రభుత్వములో డబ్బులు తెప్పించి అభివృద్ధి కి సకరించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవం తమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళు తున్నామన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగు ణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళ తామన్నారు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగు తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలు.. బయటి మార్కెలో కన్నా.. అధిక రేట్లు ఉన్నాయని.. దీంతో రైతులకు ఆర్థికంగా భారం అవుతోందని.. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సభ్యులు సభా పూర్వకంగా తెలిపారు. వీరపునా యునిపల్లె మండలంలో కేవలం ఇద్దరు, ముగ్గురు మంది



వీఆర్వో లు మాత్రమే ఉన్నారని.. ఈ కారణంగా మండలంలో రెవెన్యూశాఖలో సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని విఆర్వోలను నియమించాలని కోరారు. గంగిరెడ్డిపల్లెను సపరేటు రెవెన్యూ విలేజ్ గా మార్చాలని, వెబ్ ల్యాండ్ లో ఆ గ్రామమే చూపించడం లేదని, పరిశీలించా లని సభ్యులు కోరారు ఉమ్మడి కడప జిల్లాల్లోని గ్రామాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారని.. నియంత్రించాలని కోరారు. కమలా పురం సి. హెచ్. సి. లో గైనకాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉందని.. వెంటనే నియామకం చేపట్టి గైనకాలజీ వైద్యసేవలు అందించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షపునీరు. ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహిం చేందుకు.. ప్రణాళికలు రూపొం దించి చర్యలు చేపట్టాలని, ఆక్రమణలను నియంత్రించాలని పలువురు సభ్యులు సభాముఖంగా తెలియజే సారు. ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామంలో ఒక్క చేనేత కార్మికుడు. లేకపోయినా.. 50 మంది పైగా చేనేత పెన్షన్లను అందుకుంటున్నారని.. దీనిపై విచారణ జరిపించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు

## పంట సాగు చేసిన ప్రతి రైతు రశీదులు పొందండి

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి**



కమలాపురం, మేజర్‌న్యూస్: ఖరీఫ్ 2024 సీజన్‌కి సంబంధించి పంటలు సాగుచేసి నమోదు చేయించుకున్న ప్రతి రైతు రశీదులు పొందాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి తెలిపారు. బుధ వారం మండలంలోనిపెద్దచెపప్పులి రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలో కమలాపురం మం డలం 16 రైతు సేవా కేంద్రాల పరిధిలో 1760 మంది రైతులు పంట నమోదు చేయించుకున్నారు. వల్లూరు మండల పరిధిలో 2465 మంది చేసు కున్నారు వీరపునాయునిపల్లి మండల పరిధిలో 4481 మంది, ఎర్రగుంట్ల మండల పరిధిలో 2218 మంది ఇ పంటనమోదు చేసుకున్నారు. వీరందరు కూడా ఈకేవైసీ చేయించుకోవడమైనది . రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి వారి యొక్క ఈ పంట రశీదులు పొంది జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి దస్తగిరి వ్యవసాయ సహా యకులు శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ వాహనము ద్విచక్ర వాహనం ఢీ : వ్యక్తి మృతి



కలసపాడు, మేజర్‌న్యూస్ : మం డలంలోని సింగరా య పల్లె గ్రామం దగ్గ ర తుఫాను వాహనం ఢీకొని ద్విచక్ర వాహ నదారుడు మస్తాన్ వల్లి (42) అనే వ్యక్తి మృతి చెం దాడు. మృతుడి సొంత గ్రామం ప్రకా శం జిల్లా మార్కాపురం గ్రామము, తంబళ్లపల్లె గ్రామములో వివాహము చేసుకున్నాడు..మృతుడు కలసపాడు నుండి తంబలపల్లెకు పోతున్న సమయంలో రెడ్డిపల్లి నుండి పోరుమాళ్ళ వస్తున్న తుఫాను వాహనం నెంబర్ ఎపి 27 టిఎక్స్ 0565 ఢీ కొని మృతి చెందాడు.. సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపడుతున్న కలసపాడు ఎస్సై చిరంజీవి పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర సమి సేవలో సాంఘిక సంక్షేమ జాయింట్ సెక్రెటరీ



బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలో ని జగద్గురు శ్రీమద్విరాట్ పోతు లూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జాయింట్ సెక్రటరీ శివరావు దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి సోదరుడు శ్రీ సంపత్ కుమార్ స్వామి వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదలు అందజేశారు. ప్రకాశం జిల్లా డిసిఒ జయ, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు బసిరెడ్డి, సుమిత్ర మేడం, బొల్లు రామమోహన్ సార్. పాల్గొన్నారు

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకున్న రాష్ట్ర ఫారెస్ట్ ఐఆర్ఓ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని రాష్ట్ర ఫారెస్ట్ ఐఆర్ఓ బాలాజీ దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఆయన వెంట ఫారెస్ట్ డిఎస్పి ఫారెస్ట్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## హీరోజిపురంలో రెవిన్యూ గ్రామసభ



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మం డలంలోని హిరోజిపురం గ్రా మంలో బుధవారం రెవెన్యూ సమస్యలు పరిష్కరించేలా ఆ గ్రామంలో గ్రామసభ నిర్వహించామన్నారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మా ట్లాడుతూ ఈ గ్రామసభ ద్వారా ఆ గ్రామంలో 15 అర్జీలు వచ్చాయని ఆయన అన్నారు. ఆర్జీలలో ఒకరికి విస్తీర్ణాలు ఎక్కువ ఒకరికి తక్కువ ఉన్నాయని అన్నారు. అలాగే అన్నదమ్ములు సమస్యలలో ఒకరికి ఎక్కువ భూమి ఒకరికి తక్కువ భూమి ఉండడంవల్ల ఆ భూ సమస్యల వల్ల ఒకరికొకరు కక్షలు పెంచు కోకూడదని ఆయన ఆ రైతులకు వివరించారు. వీటిని వీలైనంత త్వరలో ఆ భూ సమస్యల నుండి పరిష్కరించేలా చేస్తామని ఆ గ్రామ సభలో ఆ గ్రామ రైతులకు వివరించాము అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఈశ్వరయ్య, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ రమణారెడ్డి,మండల సర్వేర్ పార్వతి, వీఆర్వో, గ్రామ రైతులు పాల్గొన్నమన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు, జాగ్రత్తలు

**మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి**



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలంలోని ఎర్ర గుడి పాడు మరియు పందిళ్ళపల్లి గ్రామపంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో రైతులు సమావేశము మరియు పంట పొలాల సందర్శన చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ రైతులు అధిక దిగుబడులు సాధించడానికి స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రానున్న కాలంలో తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యమైన దిగుబడులు, ఆరోగ్యకరమైన పంటలు పండించడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు దోహదపడతాయి. కషాయాలు, జీవామృతము, తయా రు చేయు విధానాలను రైతులకు వివరించడం జరిగింది. మినుము పంటలో ఇనుము దాతులోపము అధికంగా ఉండడం వలన రైతులు చిలేటేడ్ ఐరన్ ఏ2 జి ఆర్ మరియు 19.19.19 ఏ10 జి ఆర్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. పంటలలో చీడపురుగుల నివారణకు తగిన సూచ నలు సలహాలు ఇవ్వడం జరిగింది. శనగ మరియు మినుము పంటలలో యాజమాన్య పద్ధతులు తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సతీష్, అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ , మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

### గ్రామసభలో తెదేపా నాయకులు ఫిర్యాదు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం శాఖ రాజు పల్లి, గ్రామ పంచాయతీ, మోహిద్దీన్ సాహెబ్ పల్లె గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో 123 వార్డ్ చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు గ్రామ సభలో ప్రభుత్వ భూములు ఆక్రమణ పై సిద్ధవటం తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడమైనది తెదేపా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో శాఖరాజు పల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్, 459,427/1,427/2 పై తెలిపిన సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం అవుతున్నాయని ప్రభుత్వ కార్యాలయాల సెలవు దినాలలో జెసిబి యంత్రాలతో పనులు చేస్తూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం జరుగుతుందని మండల తాసిల్దార్ కు గ్రామ సభలో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు

## మాంసాహార ప్రియుల రుచుల కనుగుణంగా పొట్లం బిరియాని



మదనపల్లె, మేజర్ న్యూస్ : మాంసాహార రుచుల్లో సరికొత్త అను భూతులు పంచే పొట్లం బిరియాని మదనపల్లి పట్టణంలో అందుబాటులోకి రావ డం శుభపరిణామమని వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయం మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కదిరి రోడ్డు, ఎల్.ఐ.సి బిల్డింగ్ పక్కన పొట్లం బిర్యాని సెంటరును ఆయన ప్రారంభించారు. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ చికెన్,మటన్,ఫిష్ లతో వివిధ రకాల రుచికరమైన వంటకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు.సామాన్య ప్రజ లకు రుచి కరమైన బిర్యాని తక్కువ ధరకే అందించడం వీరి ప్రత్యేకత అన్నారు. అనంతరం పొట్లం బిర్యాని నిర్వాహకులు సందీప్ మాట్లాడుతూ చికెన్, మటన్, ఫిష్, ప్రాన్స్ బిర్యానీలు, బగారా రైస్, చికెన్ కబాబ్‌రకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. శాకాహారులకు ఖాజు బిర్యాని, పన్నీర్ బిర్యానీ లభిస్తాయన్నారు. హైదరాబాద్, వరంగల్, తిరుపతి నగరాల తరహాలోనే పొట్లం బిర్యానీ పట్టణ ప్రజలకు అందజేస్తున్నట్లు, నియోజకవర్గం ప్రజలు పొట్లంబిర్యానీ రుచులు చూడాలని కోరారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించే ఆలోచన మానుకోండి బికేయంయు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమిరాజకీయ నాయకుల పెట్టే ఒత్తేళ్లకు లొంగి నిజాయితీగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించే ఆలోచనలను మానుకోండి... లేదంటే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తాం... పండుగోల మణి..,. హెచ్చరిక. ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి, జిల్లా సమితి నాయకులు కామ్రేడ్ ఎం జయరామయ్య, కామ్రేడ్ రమణయ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డ్వామా పిడి వెంకటరత్నంకి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏకూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెట్టే ఒత్తిళ్లకు లొంగి 10, 15 సంవత్స రాలు నుండి నిజాయితీగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తక్షణమే ఆ ఆలోచనలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు, లేనియెడల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం ఎదుట వేలాదిమందితో దిగ్బంధం కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## యువశక్తి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు ప్రశంసనీయం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జ్ఞానం అనేది విద్యార్థి యువత ఎదుగుదలకు ఆయుధమని మదనపల్లి వన్‌టౌన్ సిఐ చాంద్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రాజ్ భవన్ ఫంక్షన్ హాల్ నందు యువశక్తి ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శివాజీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మదనపల్లి వన్ టౌన్ సిఐ చాంద్ బాషా,బిఎస్పి పార్టీ నాయకులు బందెల గౌతమ్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిచెట్ల గణేష్,గ్రామజ్యోతి డైరెక్టర్ సుభద్ర, చైతన్య సర్వీస్ సొసైటీ నుండి కవితా రాణి,డాక్టర్ జివిఎస్ బాబు, భాను, గోవింద్, మోహన్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులకు కృతజ్ఞతా భావంతో ఉండాలని సూచించారు. యువత జ్ఞానాన్ని పెంపొందించుకొని సన్మార్గంలో పయనిస్తే ఉన్నతంగా ఉంటారని ఆకాంక్షించారు. యువత పార్టీలకు, వ్యసనాలకు దూరంగా వుంటూ కుటుంబాన్ని ప్రేమించి విద్యాభ్యాసంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. బందెల గౌతమ్ మాట్లాడుతూ యువత శక్తి మనసు సన్మార్గంలో నడిస్తే అడ్డంకి ఏది కాదని, దుర్మార్గంగా వ్యవహరిస్తే భవిష్యత్తు మొత్తం శూన్యమేనన్నారు. యువత పట్టుదల లక్ష్యం తో ముందుకు సాగినప్పుడు మాత్రమే అనుకున్న లక్ష్యాలను అధిగమించి ఉన్నతస్థాయిలో ఉంటారని పేర్కొన్నారు. అనంతరం కలిచెట్ల రెడ్డి గణేష్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్న సొంత నిధులతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పేద విద్యార్థులను దత్తత తీసుకొని వారిని చదివించడం రాష్ట్రవ్యాప్తంగా అనేక శాఖలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కవితా రాణి గ్రామజ్యోతి సుభద్ర, డాక్టర్ జీవీఎస్ బాబు యువశక్తి ఫౌండేషన్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వం కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ పై అవగాహన సదస్సు



కురబలకోట,మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆఫీస్ విశాఖపట్నం అసిట్టంట్ డైరెక్టర్ ఎస్.ఎల్.నరసింహ కుమార్‌చే ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ పై ఎంబీఏ, బీటెక్ విద్యార్థులకు అవగా హన సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఎల్. నరసింహాకుమార్ మాట్లాడుతూ సంభావ్య వ్యవస్థాపకులను ప్రోత్సహించడం గుర్తించడం వారి స్వంత వ్యాపారాన్ని ప్రారంభించడానికి వారికి నైపుణ్యం జ్ఞానాన్ని అందించడం ప్రోగ్రామ్ ప్రధాన లక్ష్యం, ఎంఎస్ఎంఈ కిందకు వచ్చే పథకాలు ఏమిటి, ఎంఎస్ఎంఈ భారత ప్రభుత్వం ఆర్థిక మద్దతు రాయితీలను ఎలా అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్. ఎల్.నరసింహాకుమార్, అన్నమయ్య ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ డి.శంకరప్ప, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,ఎంబీఏ,బీటెక్‌విద్యార్థులుఅధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: చిన్నమండెం మండలం రామాపురం దిగువగొట్టివీడుకు చెందిన నాగరాజా అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన రమణయ్య కుమారులు శ్రీనివాసులు ఆంజ నేయులు దాడి చేశారు. నాగరాజుకు చెందిన దిగువ గొట్టివీడులోని సర్వేనెంబర్ 9/4లో 1.68 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన రమణయ్యకు కౌలుకు ఇచ్చినట్లు నాగరాజ పేర్కొన్నారు. కొద్దిరోజుల తర్వాత రమణయ్య నాగరాజుకు చెందిన 1.68 ఆన్లైన్ చేసుకున్నారని తెలిపారు. ఇది తెలుసుకున్న నాగరాజు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నారు. తర్వాత తన పొలంలో ఈ భూమి కోర్టులో ఉన్నది ఎవరు క్రయవిక్రయాలు చేయ రాదని సూచిక బోర్డు ఏర్పాటు చేయడంతో రమణయ్య కుమారులు శ్రీనివాసులు, ఆంజనేయులు మా భూమిపై కోర్టుకు ఎలా వెళతావని బుధవారం దాడి చేసినట్లు నాగరాజ తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## చెత్తను శుభ్రం చేసిన అధికారులు

### సూర్య వార్తకు స్పందన



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలోని నూనెపల్లి రోడ్డు మున్సిపల్ పార్కు వద్ద తదితర ప్రాంతాల్లో మున్సిపల్ సెక్రెటరీ బి హర్షవర్ధన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు పేర్కొన్న చెత్తను తొలగించారు. మంగళవారం సూర్య నేటి దినపత్రికలో ప్రచురించిన కంపు కొడుతున్న రాజంపేట పట్టణం అన్న శీర్షిక స్పందించిన మున్సిపల్ అధికా రులు బుధవారం చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ సెక్రెటరీ బి. హర్షవర్ధన్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ ఏ ప్రాంతంలోనూ చెత్త నిలువ లేకుండా చేస్తామని కాల్వని పరిశుభ్రంగా ఉంచుతామని బ్లీచింగ్ చల్లించి దోమలు ఉత్పనం కాకుండా చేస్తామన్నారు.

## సమగ్ర సాగుపద్ధతులు అధిక దిగుబడులు సాధ్యం

### - మదనపల్లె ఏడిఏ శివకుమార్ సూచనలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : సమగ్ర సాగుపద్ధతుల ద్వారా అధిక పంట దిగుబడి సాధ్యమవుతుందని ఏడిఏ శివకుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లె మండలం,పోతపోలు గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మదనపల్లె వ్యవసాయ ఏడిఏ శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు పంటసాగులో చేస్తున్న పొరపాట్లను వివరించారు. ఏఓ నాగప్రసాద్ మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులు వాడకుండా సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ రంగంలో అపోసైరిల్లం,(ట్రైకో డెర్మ, సూడోమోనస్) వంటి బయో ఏజెస్ట్ ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. మాహాఉద్యాన శాఖలోని పథకాల గురించి హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ తెలియ జేయడంతో పాటు ఉద్యాన పంటల సాగులో మెలకువలను వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతుల తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం విఏఏ నవ్య జ్యోత్స్న, వీ.ఎహెచ్.ఏ రాజేశ్వరి, స్థానిక నాయకులు వెంకటేష్, వెంకటరమణ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సత్య షోరూం ప్రారంభం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయాలలో అగ్రగామిగా ప్రసిద్ధిగాంచిన సత్య అంటే సంతోషం షోరూం బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. సత్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జాన్సన్ హజారియా చేతుల మీదుగా పట్టణంలోని టౌన్ బ్యాంక్ సర్కిల్ వద్ద 39వ బ్రాంచుకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ సంస్థ సేవలను విస్తరింపజేయడం ఆనందంగా ఉందన్నారు. అందులో భాగంగా మదనపల్లి పట్టణంలో నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నివస్తువులు సామాన్య ప్రజలకి కొనుగోలు చేసే విధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. కావున మదనపల్లి నియోజకవర్గం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ హెడ్,జీఎం సెంథిల్ కుమార్,ఆనంద్ కుమార్, ఏజీఎం ఉదయ్ కుమార్, మహేంద్ర, 9వ వార్డు కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ఆడబిడ్డలకు రక్షణ ఎక్కడ?

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి

## జగన్ వస్తున్నాడు అంటేనే మృతురాలి కుటుంబానికి పరిహారం





బద్వేల్, మేజర్‌న్యూస్ : మహిళలపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర హెూం మంత్రి ఏం చేస్తుందని రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని, మహిళలకు రక్షణ అనేది కనిపించే పరిస్థితి లేదని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. బద్వేల్ మున్సిపాలిటీలో ఆంజనేయ నగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మ శనివారం విగ్నేష్ అనే ప్రేమన్మది చేతిలో దారుణంగా కాల్చబడి చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాల వైసీపీ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలన రాక్షస పాలనగా ఉందని మహిళలకు రక్షణ కరువైందని ఒక ప్రక్క దాడులు జరుగుతున్న ఏమాత్రం చర్యలు తీసుకోకుండా నిద్ర వ్యవస్థలో ఉందన్నారు. రాష్ట్రంలో వరుసగా ఆడ పిల్లల మీద జరుగుతున్న దారుణాలకు చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు సంఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమా త్రం మృతురాలి కుటుంబ సభ్యులను ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు జగన్ మృతురాలి కుటుంబాన్ని పరామ్మర్శిస్తారని తెలిసిన వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చలనం వచ్చి నేను వచ్చే గంట ముందు ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు బాధితులకు తెలుగుదేశం పార్టీనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ అతిథి సింగ్ ద్వారా 5 లక్షలు, బద్వేలు ఆర్డీఓ ద్వారా మరో 5 లక్షలు ఆర్థిక సహాయం చెక్కులు అందజేయడం జరిగింద న్నారు. రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతల క్షీణించిపోతున్నాయన్నారు. మహిళ రక్షణ కోసం తెచ్చిన దిశ చట్టాన్ని మాపై ఉన్న వ్యతిరేకతతో తుంగలో తొక్కారని అన్నారు. అదే జగన్ పర్యటన రాకుంటే మృతురాలి కుటుంబానికి ఎలాంటి సహకారాలు పరిహారం అందేవికావని తెలిపారు. చనిపోయిన విద్యార్థి టెన్త్ క్లాస్‌లో స్కూల్లో టాపరని అని అమ్మాయికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉండగా ఒక ప్రేమ కారణంతో దారుణంగా చంపబడడం మనసును కలచి వేసిందన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించలేదన్నారు. ఈ ప్రభుత్వ ఏర్పడిననాలుగు నెలల పాలనలోచంద్రబాబు పరిపాల నలో అగత్యాలు అన్యాయాలు మహిళలపై పిల్లలపై దాడులు అధికమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలలో వ్యవధిలో దాదాపుగా 64 దాడులు జరిగాయని సామాన్య ప్రజలు మహిళలపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర హెూం శాఖ మంత్రి ఎక్కడ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్ర వ్యవస్థను వీడి మేలుకోవాలని హెచ్చరించారు రాష్ట్రంలో దాడులను అరికట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు . అలా కాకుండా దాడులు అరికట్టలెకపోతే ప్రజలు కచ్చితంగా మీ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేస్తారు అన్నారు.వారికి ఏమాత్రం న్యాయం జరిగే సంఘటనలు కనబడలేదని వారు వాపోయారు .ప్రజలకు సేవలు చేయాలి గాని వ్యక్తిగత కక్షలు పెంచుకొని వ్యవస్థలను నాశనం చేయొద్దని, లేకుంటే ప్రజలు తిరుగుబాటు చేస్తే పతనం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ వైస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ తనిఖీ చేసిన జడ్జి ఎస్ కృష్ణన్ కుట్టి





చిన్నమండెం మేజర్ న్యూస్ హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఐదు గంటలకు చినమండెం ఏపీఎస్ డబ్ల్యు ఎస్సీ హాస్టల్ బాలుర నందు విజిట్ చేసిన అన్న మయ్య జిల్లా ఐదోవ అదనపు జిల్లా జడ్జి ఎస్ కృష్ణన్ కుట్టి. హాస్టల్ లోని విద్యార్థులను తరగతి గదులను పాటు నిద్రించే గదులు వంటగదులు స్టోర్ రూమ్ బాత్రూంలో తనిఖీ చేసి ఉన్నాడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు చిన్నమండెం మండలానికి చెందిన ముస్లిం విద్యార్థి వికలాంగుడు అయినందువల్ల అతనికి వచ్చే శనివారం కోర్టుకు రావాలని అక్కడ ప్రభుత్వ డాక్టర్ ద్వారా అతని కాళ్లు వంకరగా ఉన్న దానిని సర్జరీ చేయడం జరుగుతుందని పోలీసులకు ఆదేశించారు. విద్యార్థులు అన్ని విధాల చక్కెరాల గురించి అడిగి తెలుసుకున్నాడు ప్రతి ఒక్కరిని ఏ క్లాసు ఏమి పేరు అని అక్కడ ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని పలకరించడం జరిగింది. విద్యార్థులకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి చిన్న సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు వారిని చికిత్స చేయించాలని హాస్టల్ అధికారిని ఆదేశించారు బాత్రూం పైకప్పు శిథిలావస్థకు రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడకుండా వాటిని అధికారుల ద్వారా ఏర్పాటు చేయడానికి ఆదేశించడం జరుగుతుందని జడ్జిగారు అన్నారు విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులను అందజేయాలని వసతి గృహ సంక్షేమ అధికారులను సూచించారు ఏమన్నా సమస్య ఉంటే మా దృష్టి తెచ్చిన ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తాము అన్నారు ఈ విజిట్ కార్యక్రమంలో జిల్లా ఐదవ అదనపు జడ్జి ఎస్ కృష్ణన్ కుట్టి కోర్టు సిబ్బంది పోలీసులు సంక్షేమ హాస్టల్ సిబ్బంది వార్డెన్ పాల్గొన్నరు.

# సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

## ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం



వేంపల్లె, మేజర్‌న్యూస్: కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకెల్టీ అసోసియేషన్ ద్వారా 2018లో చేరిన గెస్ట్ ఫ్యాకెల్టీందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ ను కోరారు. ఈమేరకు వైస్ ఛాన్సలర్ తో పాటు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకెల్టీకి ఏపి హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతూ ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ కు వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఛాన్సలర్ గా పనిచేసిన కేసీ రెడ్డి తమ సమస్యలను పట్టించుకోలేదని, ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకెల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

హెూల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన, హైకోర్టు, ఆర్టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసులు, అభివృద్ధి కార్యక్రమాలలో భూసేకరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ అంశాలలో కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శ కత ముఖ్యం. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలి. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలి. చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయండి. ప్రజల వద్ద మంచి పేరు సంపాదించుకోవాలి. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని ఉద్బోధించారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టపరకారం చర్యలు చేపట్టి నాణ్యత గా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని.. ఆ దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై సమీక్షించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత. సీఎంఓ కార్యాలయం నుంచి దరఖాస్తులు వచ్చినప్పుడు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. సమ స్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబం ధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రాజంపేట డివిజన్‌లో ఫ్రీ హెూల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించారని.. ఇందుకు సబ్ కలెక్టరును, తాసిల్దారులను ప్రత్యేకం గా అభినందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. కోర్టు కేసులు లోకా యుక్త జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులపై ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకోవాలి. నిర్ణీత వ్యవధిలో కౌంటర్లు ఫైల్ చేయాలి. కం కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత కాలపరిమితిలోగా కౌంటర్లు సబ్మిట్ చేయాలని కోరారు. నాలా కేసులను, డివిజన్ పరిధిలో భూ అభివృద్ధి పనుల భూసేకరణ, అలియనేషన్ అంశాలను సమీక్షించి తగు సూచన లు చేశారు. రాజంపేట మున్సిపాలిటీలో మురుగునీటి శుద్ధి కార్య క్రమం నిమిత్తం భూ సేకరణ అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. బదిలీ అయిన వీఆర్వోలను వెంటనే (నేడే) రిలీవ్ చేయాలని తాసిల్దారులకు సూచించారు. బదిలీ అయిన ప్రదేశంలో విఆర్వోలు విధుల్లో చేరాలి. విధుల్లో చేరని వారిపై చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... ఆయా అంశాల్లో తాసిల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలి. వారి పరిధిలో లేని అంశాలను ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని... ఈ మేరకు నిబంధనలను అవగాహన కల్పించుకొని మండల వారీగా పారదర్శకంగా విచారణ చేసి... సివిల్సప్లై, డీఎస్ఓ లతో సంప్రదించి రేషన్ కార్డులు జారీ చేయాల్సిన జాబితాను రూపొం దించాలని పేర్కొన్నారు.సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, సర్వేశాఖ జిల్లా అధికారి భరత్ కుమార్, డీఎస్ఓ, తాసిల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, వీఆర్వో, వీఆర్ఏ లు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలకు టిఎన్ఎస్ఎఫ్ వినతి




రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, బోయినపల్లి, తాళ్లపాక మన్నూరు పంచాయతీల పరిధిలో ఉన్న ఏపీఐఐసీ భూములను కొందరు వైకాపా నాయకులు ఆక్రమించుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం నాడు రాజంపేటకు విచ్చేసిన అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కి టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సిద్ధిక్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ఏపీఐఐసీ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు, రాజంపేటలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని వాటిని అధిగమించాలంటే ఆక్రమణలో ఉన్న ఏపీఐఐసి భూములను నూతన పరిశ్రమల కోసం పారిశ్రామిక వ్యక్తులకు ఆ భూములను అప్పజెప్పితే కొత్త పరిశ్రమలు వచ్చి నిరు ద్యోగ సమస్య తగ్గుతుందన్నారు. ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను ప్రోత్స హిస్తుందన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెంచాలని నిరంతరం ఐటీ మంత్రి లోకేష్ శ్రమిస్తున్నారు. కొందరు వైకాపా నాయకులు భూములను కాజేసి పరిశ్రమ ఉండవలసిన స్థానాలలో వారి సొంత భవనాలు కట్టుకొని విల్లాసంగా అనుభవిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఏపీఐఐసీ భూములను ఆక్రమించిన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలన్నారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తాళ్లపాక చెరువును కబ్జా చేసిందన్నారు. ఆ చెరువును ప్రక్షాళన చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పాండురాజు, తెలుగు యువత నాయకులు ఎన్టీఆర్ కేశవ పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మండల ఎస్సై చిరంజీవి బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నివారించడంపై యువత పాత్ర ఉండాలని పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం 24 వ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్లో 9,10, తరగతుల చదివే విద్యార్థిని, విద్యార్థులచే వ్యాసరచన ,ఎస్సై కాంపిటీషన్ పోటీలు స్కూల్ యాజమాన్యంతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేసి కడప జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ఎస్సై చిరంజీవి తెలిపారు.

# రైల్వేకోడూరులో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరులోని స్థానిక టోల్గేట్ వద్ద అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది ప్రభాస్ 45వ పుట్టినరోజు వేడుకలు మాజీ మార్కెట్ చైర్మన్ సంగరాజు రవిరాజు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రాజు ఆధ్వర్యంలో క్షత్రియులు మరియు ప్రభాస్ అభిమానుల నియోజకవర్గంలోని అందరూ కలిసికట్టుగా వారందరి సహాయ సహకారాల మధ్య భారీ కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది తెలుగు పవర్ స్టార్ ప్రభాస్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మండలంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రభాస్ అభిమానులు భారీ సంఖ్యలో క్షత్రియులు అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది అని మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు తెలియజేశారు.

# భూముల రీసర్వేపై రైతులకు అవగాహన ఉండాలి

### తాసిల్దార్ భీమేశ్వరరావు



పీలేరు మేజర్ న్యూస్ రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే చేసుకుని సరిహద్దులలో రాళ్ళను నాటుకుంటే రైతుకు రైతుకు మధ్య విభేదాలు ఉండవని. రీసర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి గ్రామసభ లను నిర్వహిస్తున్నదని తాసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. పీలేరు మండలం జాండ్ల గ్రామం మజర ఆవులయ్యగారిపల్లి లో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం విస్తీర్ణం 144.45 ఎకరాల భూమిని సర్వే చేయగా 12 జాయింట్ భూములకు సంబం ధించి, నాలుగు సర్వే నెంబర్లలో విభజన జరగాల్సి ఉందని, వీటిని త్వరలో మార్పులు చేసి కొత్త పాసు పుస్తకాలను ప్రభుత్వం ఇవ్వనున్నదని భీమేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి సుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ కిరణ్మయి, వీఆర్వో శాంత కుమార్ రెడ్డి, గ్రామ రైతులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 9న అయ్యప్ప ఆలయంలో ధ్వజారోహణం

### - ఆలయ కమిటీ సభ్యులు వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీఅయ్యప్ప దేవస్థానం నందు నవంబర్ 9 నుంచి పుష్పాభిషేకం, ధ్వజారోహణం,అభిషేకాలు,అన్నదాన కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ స్వామి భాస్కర్,జర్మన్ రాజు, గుర్రంఆనంద్, హేమంత్, శివమూర్తి, గురుస్వాములు కామేష్, బాలకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జరుగుతాయన్నారు.అయ్యప్ప భక్తులు సహాయ, సహకారాలు అందించాలని తద్వారా ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు, పట్టణ ప్రజలు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చాలని వారు కోరారు. కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు

సిద్ధపటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ భాకరాపేట గ్రామ సచివాలయం నందు గురువారం శుక్రవారం తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపారు వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు

# దళితులంటే అంత చులకనా

### మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి హరి

కలికిరి మేజర్ న్యూస్ : దళితులు అంటే అంత చులకనా అని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి వి.హరి వాయల్పాడు ఎస్సై పై మండిపడ్డాడు. వాల్మీకిపురం గాంధీ పేట కు చెందిన రఘు అనే దళితున్ని బట్టలు విప్పి కొడతా నాకొడకా అంటూ ఫోన్ లో దుర్భాషలాడిన సంఘటన పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కలికిరి క్రాస్ రోడ్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానం గురించి రఘు యస్ఐను అడగ్గా ఎవడ్రా నువ్వు నాకు ఫోన్ చేసేదానికి, నీకు ఎంత ధైర్యం నా కొడకా స్టేషన్‌కి వస్తే బట్టలు విప్పి కొడతా కొడకా అని దుర్భాషలాడాడని, దళితులు ఎక్కడ ఉండాలో అక్కడే ఉండండి అని రఘు పైన విరుచుకుపడి అవమానించడం సరైన పద్ధతి కాదని, న్యాయాన్ని కాపాడాల్సిన వారే ఇలా దళితుల్ని దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తులో దళితులను అవమాన పరిచిన వారికి శిక్ష విధించేలా చట్టం తీసుకురావాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలికిరి మాలమహానాడు మండల అధ్యక్షుడు వి భాను, ప్రకాష్ , జిల్లా ప్రచార కార్యదర్శి సహదేవ, రామ, సురేష్ , గోవిందు, సంజీవ, సహదేవ, చంద్ర, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యనభ్యసించాలి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ విద్యార్థులలో పట్టుదల, క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు కలిగి ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మానవతా అధ్యక్షులు ఖాదర్ భాషా పేర్కొన్నారు. రాయచోటి మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సమాజం పట్ల నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మానవతా ప్రశంసా పత్రాలతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌరవించి వారి సూచనలను తప్పకుండా పాటించినప్పుడే ఉన్నతమైన శిఖరాలను చేరుకోగలరన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జానకి, మానవతా సంస్థ సెక్రటరీ అంకం జయచంద్ర రెడ్డి, చైర్మన్ ఆరమాటి శివగంగి రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందం రెడ్డి,మండల కన్వీనర్ చింతం రెడ్డి వెంకటరామిరెడ్డి,గౌరవ అధ్యక్షులు వెంకట రమణ, డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, జగదీష,బోధన ఉపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్, ఆంజనేయులు, ఉత్తన్న, రామచంద్ర రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని నీలకంఠరావుపేటలో గురువారం కింగ్ హాస్పిటల్ కడప ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు మండల వైసీపీ మైనార్టీ నాయకుడు అయూబ్ ఖాన్ తెలిపారు ఈ ఉచిత వైద్య శిబిరంలో చిన్నపిల్లలకు సంబంధించిన వ్యాధులు సంతానంలేని వారికి, స్త్రీలకు సంబంధించిన సమస్యలకు గర్భవతుల సంబంధించిన సమస్యలు విష జ్వరాలు షుగర్ బీపీ థైరాయిడ్ గ్యాస్ ట్రబుల్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు.

# రైలు కిందపడి ఇద్దరు యువకులు మృతి

పీలేరు మేజర్ న్యూస్ పీలేరులోని వెలుగు సమక్య రాజీవ్ నగర్ కాలనీ మధ్యలో ఉన్న రైల్వే లైన్ పై కిరణ్ (18), యాసీన్ (20) సంవత్సరాల యువకులు బుధవారం రాత్రి మృతి చెందారు. వీరు వెలుగు సమక్య కార్యాలయం వెనుక వీధిలో నివాసం ఉన్నారు. వీరిద్దరూ రాత్రి 12 గంటలకు మద్యం సేవించుటకు రైల్వే లైను పక్కలో కూర్చుని మద్యం సేవిస్తూ మద్యం మత్తులో మాట్లాడు కొనుచున్నారు. అదే సమయంలో అటుగా వెళుతున్న ఎక్స్ప్రెస్ రైలు కూత వేసినప్పటికీని మద్యం మత్తులో గమనించక తాగుతూనే ఉన్నారు. వీరిద్దరిని అతివేగంగా వస్తున్న రైలు ఢీకొని పోవడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. రైల్వే పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయవాడలో ముస్లిం మైనార్టీ రౌండ్ టేబుల్ సమావేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : విజయవాడలో బుధవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్ అనంతరం మైనారిటీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమా వేశానికి అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్,ముస్లిం పెద్దలతో కలిసి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా పాల్గొన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే జహా పేర్కొన్నారు. వైకాపా పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుతం ఎన్డిఏ కూటమి పాలనలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందన్నారు.మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అధిక నిధులు కేటాయించి వారి అభ్యున్నతికికృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఎట్టకేలకి విద్యుత్ దీపాల మరమ్మత్తులు



పులివెందుల, మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులలో విద్యుత్ దీపాలు ఎట్టకేలకి మరమ్మత్తులు నోచుకోవడం జరిగిందని వాటిని మున్సిపల్ కమిషనర్ రాముడు స్థానిక పార్నపల్లి రోడ్డు నందు జరుగుతున్న వీధి లైట్ల రిపేరి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరమ్మత్తులు జరుగుతున్న ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలలో చీకటమై ఉన్నటువంటి విషయాలను స్వయంగా తాను మున్సిపల్ కార్యాలయం వెళ్లి వారం రోజులు వ్యవధి లోపల మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేయగా కేవలం ఒక్కరోజు గడువులోని వీధి విద్యుత్ దీపాలకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోయినా పరవాలేదు ఉన్నవాటిని సక్రమంగా జరిగేటట్టు చూడాలని స్థానికులు వేడుకంటూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని అభినందిస్తూ, మున్సిపల్ కార్యాలయంలో సాధారణ వ్యక్తి వెళ్లి సమస్యల పట్ల తెలిపితే అధికారులు వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజేంద్ర మోక్ష ఘట్టం పై ఉపన్యాసం

### ఉపన్యాసకులు నరసింహారెడ్డి



పులివెందుల రూరల్, మేజర్న్యూస్ : పులివెందుల శ్రీమద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గీత మందిరంలో గజేంద్ర మోక్షఘట్టంపై ఉపన్యాస కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గీత ధర్మ ప్రచార సమితి వారు మాట్లాడుతూ గజేంద్ర మోక్షగట్ట ఉప న్యాసకులు పెద్ద జూటూరు వాస్తవ్యులు టీచర్ నరసింహారెడ్డి ఉపన్యాసించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం మూడవ రోజుకు చేరుకోవడం జరిగిందని, ఈ ఉపన్యాస కార్యక్రమాలు ఈనెల 27వ తేదీ భాగవత సప్తహం సమాప్తం కానున్నతని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు శ్రీ గీత ధర్మ ప్రచార సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరమ్మకు కుటుంబానికి అండగా 10 లక్షలు సహాయం ప్రకటించిన సీఎం

### ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి శిక్ష సీఎం హామీ
### కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



చెన్నూరు మేజర్న్యూస్ : ఉన్మాది చేతిలో బలైన మైనర్ దస్తగిరమ్మ తల్లిదండ్రులకు 10 లక్షలు ఆర్థిక సహాయం ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.ఈ సందర్భంగా మన్నూరు అక్బర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బాధితులకు అండగా ఉంటూనే వారికి న్యాయం జరిగేదానికి ప్రత్యేక శ్రద్ధతో నిందితుడికి త్వరగా శిక్ష పడేలా చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష పడేలా చేస్తామని బాధిత కుటుంబానికి సిఎం హామీ ఇచ్చారన్నారు.గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో చాలా మంది మహిళల పై ఆగాయిత్యాలు జరిగితే ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.అందులో 11 మంది మైనారిటీల పై అత్యంత గోరంగా కొంత మంది సైకోల మూలంగా హత్యలు జరిగితే మీ ప్రభుత్వం మూలంగా ఆర్థిక సహాయం చేశారా అని ప్రశ్నించారు.దిశా చట్టం మరియు దిశా అప్ పని చేస్తే దాదాపు 2000 మంది పైన ఎలా మరణించారో వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రూపన గుడి హుస్సేన్,బాబయ్య,అమీర్ ఖాదర్ బాషా,సీమన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైల్వే నిర్మాణానికి మంగళం పలికినట్లేనా?

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి చూస్తుంటే కడప- రాయచోటి- మదనపల్లి- బెంగళూరు నూతన రైల్వే మార్గం నిర్మాణానికి మంగళం పలికినట్లు కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు భరించే షరతులతో ఈ ప్రాజెక్టును మంజూరు చేసిందన్నారు. మొదటి దశ పనుల కింద కడప నుంచి పెండ్లిమర్రి వరకు పూర్తైందని, రూ.351 కోట్లు ఖర్చు అయిందన్నారు. దీనికి రాష్ట్ర వాటా కింద రూ.132.39 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. అనంతరం వైకాపా అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయలేదన్నారు. దీంతో రైల్వే శాఖ పనులు నిలిపేసిందన్నారు. ఇంతటితో ఆగక ఈ ప్రాజెక్టు వద్దని, ముద్దనూరు-పులివెందుల- ముదిగుబ్బ లైన్ మంజూరు చేయాలని వైకాపా ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందన్నారు. ఈలోపు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాయన్నారు. పనులు పునః ప్రారంభం కాలేదన్నారు. మిగతా అన్ని ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కానీ కడప - బెంగళూరు లైన్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదన్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ ప్రాజెక్టుకు మంగళం పాడినట్లు కనిపిస్తోందన్నారు. ఇది రాయలసీమకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నిద్రలేచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి పనులు పునః ప్రారంభమై విధంగా చూడాలన్నారు. లేకపోతే రాయలసీమ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు.

# కంటి వైద్యశాలను సద్వినియోగం చేసుకోండి

### భారతి సిమెంట్ పరిశ్రమ చీఫ్ మేనేజర్ సాయి రమేష్



కమలాపురం, మేజర్న్యూస్ : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎప్పటికీ ముందు ఉంటామని అందుకోసమే ప్రజలకు అందుబాటులో కంటి వైద్యశాలను ఏర్పాటు చేశామని భారతి సిమెంట్ పరిశ్రమ చీఫ్ మేనేజర్ సాయి రమేష్ తెలిపారు బుధవారం స్థానిక మూడోళ్ల కూడా ఎర్రగుంట్ల రోడ్డు నందు పుష్పగిరి కంటి వైద్యశాల వారి సహకారంతో కంటి వైద్యశాలను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిశ్రమ కేవలం వ్యాపారం మాత్రమే చేయడం లేదని, దానితో పాటు సమాజ శ్రేయస్సే ముఖ్యం అని, సమాజ సేవ పట్ల అంకిత భావంతో పని చేస్తున్నామని తెలిపారు. తమ పరిశ్రమ కేవలం వ్యాపార దృక్పథంతో మాత్రమే పని చేయడం లేదని, సమాజ శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే పలు చోట బస్ షెల్టర్లు, శుద్ధి నీటి కేంద్రాలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, డయాలసిస్, హిమో డయాలసిస్ సెంటర్లు, మరుగుదొడ్లు తదితరవి ఏర్పాటు చేశామన్నారు. అలాగే దత్తత గ్రామాల్లోని పాఠశాలల్లో ఫర్నీచర్తో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు మెరుగు పరిచామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తమ పరిశ్రమ ముందు వరుసలో ఉంటుందన్నారు. మండల ప్రజలు ఈ కంటి వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశాలలో ఉచితంగా వైద్యం అందించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు ఉచితంగానే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ చీఫ్ మేనేజర్లు గోపాల్ రెడ్డి, పేర్ల భార్గవ్ రెడ్డి, సీఎస్ఆర్ నీతేశ్వర్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

### యూనిట్ ఇంచార్జి కె. వెంకటయ్య




చెన్నూరు, మేజర్న్యూస్ : ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించి పంటలు సాగు చేయటం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ (ఏపీ సిఎన్ఎఫ్) యూనిట్ ఇంచార్జి కె. వెంకటయ్య తెలిపారు.చెన్నూరు మండలంలోని ఉప్పరపల్లి పరిధిలోని దుగ్గనపల్లి విఓ 2 లో నీమాస్త్రం తయారు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా రైతులతో కలిసి కాషాయం తయారు చేయించామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులు లేకుండా కాషాయాలతో పంటలు పండించాలని దీనివల్ల భూమి సారవంతంగా మారి ఎరలను ఉత్పత్తి చేసి భూసారం పెంపొందుతుంది అందువల్ల దిగుబడి బాగా పెరుగుతుందని మొక్క పెరుగుదలకు ఉపయోగపడుతుంది వేరు వ్యవస్థ బాగా ఉంటుందని తెలిపారు.పేడ మూత్రం ద్రావణం కూడా తయారు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాసులు, ఐసిఆర్పిలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవుని హక్కుల సంరక్షణ కోసం కదులుదాం

### సర్వసభ్య సమావేశంలో నేషనల్ చైర్మన్ కాసల కోనయ్య



కడప, మేజర్న్యూస్: మానవుని సంరక్షణ కోసం అందరం కలిసికట్టుగా ఉద్యమిద్దామని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కాసల కోనయ్య పిలుపునిచ్చారు, బుధవారం కడపలోని ఓ కళ్యాణ మండపంలో కడప జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా చైర్మన్ లోకేష్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపైన జన్మించిన ప్రతి ఒక్కరూ ప్రాణం ఉన్నంతవరకు ప్రతి వ్యక్తి సురక్షితంగా జీవించాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు, భూమి పైన జన్మించిన ప్రతి ఒక్కరు వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం, సౌభాగ్యం కలిగి జీవించాలన్నదే మా ఉద్దేశమన్నారు, సమానత్వంలో భాగంగా జాతి, లింగం, మతం, కులం వంటి అంశాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు సమాన హక్కులు కలిగి సంతోషంగా జీవించాలనన్నారు, ప్రస్తుత సమాజంలో మహిళలపైనే అఘాయిత్యాలు జరుగుతున్నాయని వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు, వారి సమస్యల పరిష్కారం కోసం రాజీపడని పోరాటం చేస్తామన్నారు, సంస్థ తరఫున దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సాయం చేస్తామని స్పష్టం చేశారు, కడప జిల్లా గ్రా చైర్మన్ లోకేష్ మాట్లాడుతూ మానవ మనుగడ ప్రశ్నార్థకం కాకూడదని మనకున్న హక్కులను సంరక్షించుకోవాలని ఇందుకు అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు, త్వరలోనే గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, సేవే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా పలువురికి నియామక పత్రాలు అందించారు, ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు, రాయలసీమ రీజినల్ చైర్మన్ సురేష్ బాబు, రాయలసీమ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య, రాయలసీమ రీజినల్ మీడియా చైర్మన్ రాఘవ, స్టేట్ ఈసీ నెంబర్ పాశం రవి, రాయలసీమ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్, రాయలసీమ జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ, కడప జిల్లా ఉమెన్ చైర్ పర్సన్ శిల్పారెడ్డి, జిల్లా మైనార్టీ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్ గౌస్, కడప సిటీ చైర్మన్ ఇర్షాద్, కమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, రాయలసీమ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కడప జిల్లా ఈసీ నెంబర్ భాస్కర్ రెడ్డి, జమ్మలమడుగు డివిజనల్ చైర్మన్ షేక్షావల్లి, జమ్మలమడుగు కాన్సెన్సీ చైర్మన్ సుధాకర్, చెన్నూరు మండల ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, దయ్యాల రవి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం దారుణం: అన్వేష్...



కలసపాడు మేజర్ న్యూస్ : శ్రీ అవదూత కాశి నాయన మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ పోలయ్య పై అక్రమంగా నమోదు చేసిన రౌడీషీట్ ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం దారుణమైన చర్య అని వారు ఆరోపించారు. మర్డర్లు, మానభంగాలు, భూకబ్జాదారులు అత్యాచారాలు, స్మగ్లింగ్లు చేసే వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయకుండా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై పోరాడే పోలయ్య పై రౌడీ షీట్ ఓపెన్ చేయడం వారి మనోభావాలను దెబ్బ తీయడమే అన్నారు. రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాకుండా పోలీస్ స్టేషన్లో ఫోటోలు వేసి బ్యానర్లను ప్రదర్శించడం బాధాకరమన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలపై మాత్రమే రౌడీ సీట్లు ఓపెన్ చేయడం దుర్మార్గమన్నారు.. పోలయ్య పై నమోదు చేసిన రౌడీ సీటుపై సమగ్ర విచారణ చేసి ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.. సుప్రీంకోర్టు రౌడీ సీట్ ఓపెన్ చేసిన వారిని కించపరిచే విధంగా ప్రదర్శనలు మరియు ఇబ్బందులకు గురి చేయకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్లో ఫోటోలు పెట్టడం ఫ్లెక్సీలు బ్యానర్లు వేసి ప్రదర్శించటం సరికాదన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ గురువయ్య సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంబడి పోలయ్య నరసింహులు వర కుమార్ ప్రశాంత్ వరికుంట్ల బాబు ఉప్పులూరు బాల సుందరం ఆకుల నారాయణ పల్లె రాజా పెద్దన్న సావిశెట్టిపల్లె సాగర్ ఉదయ్ వంక మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణారెడ్డి రాజీనామా చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ గుంటి వేణుగోపాల్



కడప, మేజర్న్యూస్ : యోగి వేమన యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా కొనసాగుతున్న కే కృష్ణారెడ్డి సిగ్గు శరం ఉంటే తక్షణం తన పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్ గుంటి వేణుగోపాల్ అన్నారు బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కృష్ణారెడ్డిని తొలగించాలని యోగి వేమన విశ్వవిద్యాలయ ముట్టడికీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శాంతి యుత ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు భారీగా మోహరించి అన్ని గేట్లకు తాళాలు అడ్డుకొని అక్కడి నుండి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె కృష్ణారెడ్డి గతంలో క్రిష్ణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్గా పనిచేసేటప్పుడు అవినీతి అక్రమాలకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారన్నారు విశ్వవిద్యాలయ గెస్ట్ హౌస్ లోనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి అనేక ఫిర్యాదులు రావడంతో పదవీకాలం ఉండగానే పదవిని వదులుకున్నారు యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలల లోపే మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని వాటికి సంబంధించిన కాల్ రికార్డులు కూడా ఉన్నాయన్నారు లైంగిక వేధింపులకు పాల్పడడంతో ప్రిన్సిపాల్ విధులనుండి తొలగించారన్నారు యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉన్నకే కృష్ణారెడ్డి అనేక లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అనేక మంది విద్యార్థుల జీవితాలను కొంతమంది మహిళా ఉద్యోగుల జీవితాలను నాశనం చేశారని వారు తీవ్రంగా ఆరోపించారు లైంగిక వేధింపులకు పాల్పడి వ్యకి క్తి ఉన్నత పదవి కట్టబెట్టడం సిగ్గుచేటు అన్నారు .గత మూడు నెలలుగా విద్యార్థులు , విద్యార్థి సంఘాలు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు కృష్ణారెడ్డి తన పదవిని జిల్లాలో ప్రజాప్రతినిధులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద్వారా తన పదవి నిలబెట్టుకుంటున్నాడని రెగ్యులర్ విసి కూడా కోటి రూపాయలు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేస్తానని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు విశ్వ విద్యాలయాలలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని ఉన్నత పదవులలో కూర్చోబెట్టడం సరైంది కాదన్నారు. ఇప్పటికే దేశంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు వేధింపులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని ఉన్నత విద్యాసంస్థలలో ఉన్నత పదవులు కట్టబెడితే మరింత పెరిగిపోతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కృష్ణారెడ్డి నీ వెంటనే తొలగించాలని వారు అన్నారు.

# మహిళా ఉద్యోగులు పనిచేసే చోట మౌళికసదుపాయాలు కల్పించాలి

### ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఉమెన్ కమిటి స్టేట్ సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి అసోషియేట్ చైర్ పర్సన్ సైకం శివకుమార్ రెడ్డి విజ్ఞప్తి





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న అన్ని డిపార్టుమెంట్ లలో పనిచేసే మహిళాఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం గాని,మహిళా ఉద్యోగు విధినిర్వాణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు విషయంలో ఎప్పటి కప్పుడు ఉన్నతాధికార్లు దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తున్నది. ఏపిజేఏసి అమరావతి ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్టేట్ ఉమెన్ కమిటి పనిచేస్తుందని స్టేట్ ఉమెన్ కమిటి సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి,స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ సైకం శివకుమారిరెడ్డి తెలిపారు.బుదవారం అన్నమయ్యజిల్లా రాయచోటి యన్.జి.ఓ హోమ్ ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ శ్రీ నర్శింహకుమార్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ఏపిజేఏసి ఉమెన్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి షేక్ ఖాసీంబి, జనరల్ సెక్రటరీ సాలమ్మా గారి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి మహిళా విభాగం సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్టేట్ సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్టంలో ఉద్యోగ, ఉపాధ్యయ, కార్మిక, కాంట్రాకు, ఔట్ సోర్శింగు ఉద్యోగులు సమస్యలు,ఉమెన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం,ఉద్యోగులకు రావల్సిన భకాయిల కోసం ప్రభుత్వం దృష్టికీ తీసుకొని వెళ్లి నిరంతరం శ్రమిస్తున్నది ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ శ్రీ.బొప్పరాజు వెంకటేశ్వర్లు గారు మాత్రమే కృషిచేస్తున్నారని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి ఏపిజేఏసి అమరావతి ఉమెన్ కమిటి స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ సైకం శివకుమార్ రెడి మాట్లాడుతూ మహిళలను ఇబ్బందులను తెలియ పర్చేందుకు అన్ని జిల్లాకలెక్టర్ను కార్యాలయాల లో షీ బాక్సులు ఏర్పాటు చేయించాలని, మహిళా ఉద్యోగులు పని చేస్తున్న అన్ని కార్యాలయాలలో మహిళాఉద్యోగులకు కనీస వసతులు కల్పించేలా ఆయా డిపార్టుమెంట్లుకు చెందిన జిల్లా స్థాయి అధికారు లు బాద్యతలు తీసుకొని మహిళా ఉద్యోగులకు విధినిర్వాహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవల్సిన బాద్యత సంబందిత అధికారులదేనని శివకుమారి రెడ్డి అన్నారు.

**డివిజన్ స్థాయి కమిటీలు**

అన్నమయ్య జిల్లా నందు రాజంపేట, మదనపల్లి, రాయచోటి డివిజన్లు ఉండగా మదనపల్లి డివిజన్ కమిటీ ఎన్నిక జరిగియున్నది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం కో చైర్ పర్సన్లు మరియు సెక్రెటరీలు జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుంటే చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు




కలసపాడు మేజర్ న్యూస్ :. బి.కోడూరు మండలంలోని కాసానగరం కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది, పది మరియు ఇంటర్ విద్యార్థినులకు నైతిక విలువలు– తల్లిదండ్రుల ప్రాముఖ్యత అన్న అంశం మీద పరీక్ష నిర్వహించి బాగా రాసిన విద్యార్థినులకు మెమెంటోలు, ప్రశంశా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ గౌరవ సలహాదారులు తాడిపత్రికి చెందిన రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుంటే చెడు సహవాసాల వైపు వెళ్లరు అన్నారు. ప్రతి క్షణం జీవిత లక్ష్యాన్ని కల కనాలన్నారు. పుట్టపర్తికి చెందిన పర్యావరణవేత్త ఆర్.ఆర్.రాజు మాట్లాడుతూ ప్రకృతిని అమ్మానాన్నల కంటే ఎక్కువగా ప్రేమించాలి అన్నారు. వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, సంస్థ ప్రతినిధులు వెంకటరమణారెడ్డి, జయరాం, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ప్రజల రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి గ్రామసభలు

## తాసిల్దార్ శ్రీవాణి..



వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రజల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని ఈ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వల్లూరు తాసిల్దార్ శ్రీవాణి పేర్కొన్నారు, బుధవారం వల్లూరు మండల పరిధిలోని పాతగాలివారి పల్లె గ్రామంలో మండల రెవెన్యూ అధికారులచే గ్రామ సభ నిర్వహించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రి సర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తి అయిన గ్రామాల్లో వివిధ భూ సర్వేలపై రైతులతో గ్రామసభలు నిర్వహించి భూ సర్వేలు వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా ప్రభుత్వంకు తెలియజేయబోతుందని కావున రైతులంతా ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, అనంతరం ఎమ్మార్వో శ్రీవాణి గ్రామసభలో ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు, ఈ కార్యక్రమంలో టిడిపి వల్లూరు మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఇసుకపల్లి గ్రామ టీడీపీ నాయకుడు చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కోప్పల చిట్టిబాబు, మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వో కాజా, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# కడప జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం జిల్లా మహాసభలు



జమ్మలమడుగు, రూరల్ మెజర్ న్యూస్: డిసెంబర్ 14 ,15 తేదీలలో సిపిఎం కడప జిల్లా 12వ మహాసభలు కడప నగరంలో రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని లిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మనోహర్‌లి తెలిపారు బుధవారం జమ్మలమడుగు పట్టణంలో యుటీఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఎం పార్టీ గ్రామస్థాయి శాఖ నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభలలో చర్చించి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు ఈ మహాసభలలో గత కార్యక్రమాల సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని ఆయన తెలిపారు. ఈ మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నికరజలాలు పరిశ్రమల కోసం కడప జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ మహాసభ నవంబర్ 20వ తేదీన జమ్మలమడుగు పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఈ మహాసభల సందర్భంగా ర్యాలీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని కేంద్ర రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా మహాసభలు జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని ఆయన జిల్లా ప్రజానీకానికి పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి ,జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి జి.యేసుదాసు నాయకులు ఏ.వినయ్ కుమార్ దాసరి.విజయ్, యుద్ధం నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలి

## బాణసంచా భద్రత నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

కడప, మేజర్‌న్యూస్ : ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా.. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందంగా, ఆహ్లాదకరంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై.. డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు,సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్ లలో బాణసంచా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ధ్వని కాలుష్య నియంత్రణకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని రెవిన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. షాపులు ఏర్పాటు చేసిన ప్రాంతంలో వాహనాల పార్కింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీఓలు వారంలోగా.. అన్ని బాణసంచా తయారీ గోడౌన్లను, స్టాళ్లను పరిశీలించి.. అనుమతులు ఉన్నవాటికి పర్మిషన్లు, పర్మిషన్ ముగిసిన స్టాళ్లకు రెన్యూవల్ చేయించే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తమ పరిధిలో లైసెన్స్ ఇచ్చే ముందు షాపుల వారితో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు ఇవ్వాలని అందరూ ఆర్డీవోలను ఆదేశించారు. అందుకు సంబంధించి విధివిధానాలను ఇప్పటికే సంబందిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో.. ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్,చంద్రమోహన్, సాయి శ్రీ, భాను శ్రీ, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మారావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, కడప తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఫైర్, రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో బోటాని ఆధ్వర్యంలో ఫ్లోరల్ అరేంజ్మెంట్, ఫ్లోరల్ జువెలరీ పైన సర్టిఫికెట్ కోర్స్

## బోటనీ హెడ్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం.




కడప, మేజర్‌న్యూస్ : ఎస్ కే ఆర్, ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల (కోటిరెడ్డి కళాశాల) లో బి .ఎస్. సి (బి జెడ్ సి, బి సి హెచ్) విద్యార్థినులకు ఫ్లోరల్ అరేంజ్మెంట్ మరియు ఫ్లోరల్ జువెలరీ పైన సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తూ ఉండటం తెలిసినదే. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు బొకేల తయారీ మరియు వేనీల తయారీ వ్రీత్ ల తయారీ, ఎండిపోయిన పుష్పాల నుండి ధూపం తయారీ, గులాబీ పూరెక్కల నుండి గుల్కండ్ తయారీ, రెజిన్ ఆర్ట్స్, క్యాండిల్ తయారీ మొదలగు వాటిపైన సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించడమే కాకుండా వారితో ప్రత్యేకంగా తయారీ చేయించడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి వేముల సలీం భాషా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మీరు భవిష్యత్తులో ఇలాంటి తయారీలో ముందుండి మరిన్ని తయారు చేయాలని తెలియజేశారు. బోటనీ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులో మీకు నేర్పించిన అన్ని రకాలను మీరు ఈరోజు తయారుచేసి ప్రదర్శన చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు ఇదే విధంగా మీరు భవిష్యత్తులో ఇటువంటి వాటిని తయారు చేసే స్టాటప్పులను ఏర్పరచుకొని ఇతరులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని తెలియజేశారు. ఐ క్యు ఏసి. కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినులందరూ రకరకాల పుష్పాలంకరణలను అందజేయటం ఎంతో సంతోషకరమని తెలియజేశారు అంతేకాకుండా మీరు భవిష్యత్తులో మంచి నైపుణ్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. హార్టికల్చర్ లెక్చరర్ శాలెం మాట్లాడుతూ పుష్పాలతో తయారుచేసే విలువ ఆధారిత వస్తువులు భవిష్యత్తులో మీకు ఆర్థికంగా తోడ్పడతాయని ఇవే కాకుండా ఎండిపోయిన పత్రాలు పుష్పాలతో తయారు చేసినప్పుడు అవి చాలా కాలం నిలువ ఉంటాయని వాటిని మీరు ఆన్లైన్ ద్వారా అమ్మవచ్చని ఆ వైపుగా మీరు ఆలోచించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగ ముని రెడ్డి నాగరత్నమ్మ అనురాధ పాల్గొన్నారు.

# రాజంపేట నందు మినీ జాబ్ మేళా

రాయచోటి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్, జిల్లా ఉపాది కార్యాలయం మరియు డిఆర్ డి ఎ సిడప్ వారి ఆధ్వర్యంలో 25.10.2024 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నేషనల్ అకాడమి ఆఫ్ కన్ స్టక్షన్, రాజంపేట నందు మినీ జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని అన్నమయ్య జిల్లా ఉపాది అధికారి ఏ. సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ నందు జూనియర్ రిలేషన్స్ షిప్ ఎక్ష్ క్యుటివ్స్, టాటా క్యాపిటల్ కంపెనీ నందు లోన్ ఆఫీసర్ ఉద్యోగాలకు జాబ్ మేళాజరుగుతుందని తెలిపారు. వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, ఎస్ ఎస్ సి, ఇంటర్ మీడియట్, ఏదైనా డిగ్రీ అర్హతలు పొందిన అభ్యర్థులు వారి యొక్క విద్యార్హతలకు సంబందించిన ధృవ పత్రాలు, ఫోటోస్ తీసుకుని జాబ్ మేళాకు హాజరు కావాలని, ఆసక్తి గల మహిళా మరియు పురుష అభ్యర్థులు ఉద్యోగ మేళాలో పాల్గొని వారి అర్హతకు తగ్గ ప్రైవేటు ఉద్యోగము పొందవలెనని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుండి రూ.20,000 వరకు హొదాను బట్టి జీతము పొంద వచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 8897776368 నెంబరుకు సంప్రదించవలసిందిగా తెలిపారు.